జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php




సంపుటి 16 సంచిక 139 విశాఖపట్నం శుక్రవారం 12 జనవరి 2024 8 పేజీలు వెల : 5.00





# ఇది మరో విప్లవం

## చిరు వ్యాపారులకు భరోసా

అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి:

పేదరిక నిర్మూలనలో ఓ విప్లవం సృష్టించాం. మహిళ సాధికారతలో మరో విప్లవం సృష్టించాం. చిరువ్యాపారులకు వెన్నుదన్నుగా తోడుగా నిలిచి దేశానికే దిక్సూచిగా నిలిచాం. మరో మంచి అడుగు ముందుకు వేశాం, అని ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జగనన్నతోడు పథకంలో ఏపీలో చిరువ్యాపారులకు వడ్డీలేని రుణాలు, సకాలంతో రుణం చెల్లించిన లబ్ధిదారు బ్యాంకుఖాతాలోల వడ్డీ సొమ్మును తాడేపల్లి సీఎం క్యాంప్ కార్యాలయంలో సీఎం జగన్ బటన్ నొక్కి విడుదల చేశారు.

**కలెక్టర్లు, బ్యాంకు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్**

రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, వివిధ బ్యాంకుల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ, ప్రతి పేద కుటుంబం చిరువ్యాపారంతో ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడేందుకు ఎన్నో ఇబ్బందులు పడ్డాయని, పాదయాత్రలో ఇలాంటి పేదల పరిస్థితిని గుర్తించే జగనన్న తోడు పథకాన్ని తీసుకువచ్చామని, ప్రతి ఆరు నెలలకు ఓసారి చిరువ్యాపారం చేసుకునే కుటుంబాలకు రూ.10వేలు చొప్పున రుణాలను మంజూరు చేయించటమే కాకుండా.. సకాలంలో రుణాలు చెల్లించిన లబ్ధిదారు ఖాతాల్లో వడ్డీ సొమ్మును జమ చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకూ జగనన్న తోడు పథకాన్ని 8 విడతలుగా నిర్వహించామన్నారు. ఈ 8వ విడత కార్యక్రమంలో 86.800 మందికి రూ.86 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు, 3.90 లక్షల మందికి రూ.332 కోట్ల రుణాల రెన్యూవల్, 3.95 లక్షల మందికి రూ.418 కోట్లు కొత్త రుణాల ఇచ్చామని, 5.85 లక్షల మంది లబ్ధిదారులకు రూ.13.64 కోట్ల వడ్డీ సొమ్మును జమ చేశామని, మొత్తం రూ.430 కోట్ల మేరకు లబ్ధి చేకూర్చామని సీఎం జగన్ వివరించారు.

**16.74 లక్షల మందికి వడ్డీ లేని రుణాలు..**

ఇప్పటి వరకూ రాష్ట్రంలో 16.74 లక్షల మందికి రూ.3,373 కోట్లు వడ్డీ లేని రుణాలను ఇవ్వటమే కాదు, రూ.88 కోట్లు వడ్డీ చెల్లించామని, సకాలంలో రుణాలు చెల్లించిన లబ్ధిదారులకు ప్రతి ఏటా రూ.1000లు అదనంగా వడ్డీలేని రుణాలను ఇచ్చామని, ఇలా ప్రతి ఏటా రుణ స్థాయిని రూ.13,000లకు పెంచామన్నారు. తోపుడు బళ్లు, ఫుట్ పాత్లు , టిఫిన్ సెంటర్లు, సంచార చిరువ్యాపారులు, చేతివృత్తిదారులకు ప్రభుత్వం భరోసా కల్పించిందని, ఇందులో 87 శాతం అక్కాచెల్లెమ్మలు ఉన్నారని, ఇది మహిళ సాధికారితలో మరో విప్లవమని, 79.14 శాతం మంది ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు ఉన్నారని, ఇది మరో విప్లవమని, దేశానికే దిక్సూచిగా మారిందని సీఎం జగన్ వివరించారు. కేంద్ర ప్రభుత్వం 7 శాతం వడ్డీతో పేదలకు రుణం ఇస్తే, ఏపీ ప్రభుత్వం వడ్డీలేకుండా రుణాలను ఇవ్వటమే కాదు, లబ్ధిదారులు చెల్లించే వడ్డీ భారాన్ని ప్రభుత్వం స్వీకరించిందని సీఎం జగన్ స్పష్టం చేశారు.

- ఏపీ సర్కారు పనితీరు దేశానికే దిక్సూచి
- గ్రామీణ ఆర్థిక, సాధికారితతో మరో గొప్ప అడుగు వేశాం
- ఇప్పటికి 16.73 లక్షల మందికి రూ..3,373 కోట్ల ఆర్థిక సాయం
- రూ.88 కోట్ల వడ్డీ చెల్లించాం
- 8వ విడత జగన్నన తోడులో 3.95 లక్షల మందికి రూ.418 కోట్ల రుణాలు
- 5.85 లక్షల మందికి రూ.13.64 కోట్ల వడ్డీ సొమ్ము జమ
- జగనన్న తోడులో అక్క చెల్లెమ్మలు.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలే అత్యధికులు
- తాడేపల్లి క్యాంపు ఆఫీసు నుంచి బటన్ నొక్కిన సీఎం జగన్



**చిరు వ్యాపారులను ఆదుకుంది ఏపీ ప్రభుత్వమే..**

దేశ వ్యాప్తంగా 58.65 లక్షల మంది చిరువ్యాపారులకు రూ.10,220 కోట్లు కేంద్ర ప్రభుత్వం రుణాలను ఇస్తే, ఏపీ ప్రభుత్వం మాత్రం 16.73 లక్షల మందికి రూ.3,373 కోట్ల రుణ సాయం చేసిందని, కేంద్ర ప్రభుత్వం రూ.138 కోట్ల మేరకు 7 శాతం వడ్డీని భరిస్తే, ఏపీ ప్రభుత్వం రూ.88 కోట్లు వడ్డీ చెల్లించిందన్నారు. గతంలో ఏపీలో డ్వాక్రా మహిళలకు రుణాలను ఇస్తే 18 శాతం ఎన్ పీఏ రుణాలు ఉన్నాయని, తాజాగా ఎన్పీఏ రూ.3 శాతానికి పడిపోయిందన్నారు. సచివాలయం, వలంటీర్ల వ్యవస్థ కారణంగానే గొప్ప మహిళ సాధికారిత సాధించామన్నారు. రుణాలను మంజూరు చేయించటం, రికవరీలో వలంటీర్లు కీలక పాత్ర పోషించారని, దీంతో చిరు వ్యాపారుల నుంచి 95 శాతం రికవరీ సాధించారని సీఎం జగన్ వివరించారు. ఏపీలో గ్రామీణఆర్థిక, సాధికారిత వ్యవస్థలు అభివృద్ధి పథంలో ఉన్నాయనీ, ఇందుకు ఎంతో సంతోషంగా ఉందని సీఎం జగన్ హర్షం వ్యక్తం చేశారు.

# మళ్లీ తెరపైకి ప్రత్యేక హోదా నినాదం..

## దుమ్ము దులుపుతున్నరాజకీయ పార్టీలు

అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరోసారి తెరపైకి ప్రత్యేక హోదా.. ఎన్నికల వేళ మళ్లీ బ్యానర్ ఐటమ్‌గా మారిపోయింది. స్పెషల్ స్టేటస్‌ను ఇన్నాళ్లు కోల్డ్ స్టోరేజీలో పడేసిన పార్టీలు.. ఇప్పుడు దుమ్ము దులిపి రెడీ చేస్తున్నాయి రాజకీయ పార్టీలు. 2019 ఎన్నికల సమయంలో వినిపించిన హోదా పదం.. ఇప్పుడు మళ్లీ ప్రతిధ్వనిస్తోంది. కారణం.. ఎన్నికల



జాతరలో ఓట్లు కొల్లగొట్టడానికీ..! ప్రధాన పార్టీలు హోదాను ఆయుధంగా మలచుకోవాలని సంసిద్ధమవుతుంటే.. ప్రజాసంఘాలు మాత్రం ప్రశ్నించేందుకు సిద్ధమవుతున్నాయి. ఓటుకి.. హోదాకి ఏదో అవినాభావ సంబంధం ఉన్నట్టు కనిపిస్తోంది. ఎప్పుడు ఓటు అన్న పదం వినిపిస్తుందో అప్పుడు హోదా అన్న వాదన తెరపైకి వస్తోంది. ఏపీకి ప్రత్యేక హోదా.. ఇది పాతపాటే. కానీ మళ్లీ కాస్త సౌండ్ పెంచుకుని రీసౌండ్ చేస్తోంది. టీడీపీని కార్నర్ చేస్తూ అధికార వైసీపీ మళ్లీ ఆరోపణాస్త్రాలు సంధించింది. అంతా చంద్రబాబే చేశారు.. ఆయన కారణంగానే హోదా వెనక్కిపోయిందని ఆరోపించారు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్. స్పెషల్ ప్యాకేజీకి అంగీకరించి హోదాను అటకెక్కించారని మండిపడ్డారు బుగ్గన. ఏపీని అప్పుల పాలు చేశారన్న చంద్రబాబు కామెంట్లపైనా కౌంటర్ ఇచ్చారు బుగ్గన రాజేంద్రనాథ్. టీడీపీ హయాంలో చేసిన అప్పులు, స్థూల ఉత్పత్తిని అంకెలతో సహా వివరించారు. ఆంధ్రప్రదేశ్‌ను అప్పుల కుప్పగా మార్చింది.. రాష్ట్రానికి హోదా రాకుండా చేసింది ఆ రెండు పార్టీలేనని ఆరోపించారు జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ. హోదా ముగిసిన అధ్యయం కాదని.. కలిసి పోరాడితే కచ్చితంగా సాధ్యమవుతందని ఆశాభావం వ్యక్తం చేశారు. హోదా ఇవ్వకుండా కేంద్రం చేస్తున్న అన్యాయంపై పోరాడే దమ్మున్నోళు కావాలన్నారు ఆంధ్రా మేధావుల ఫోరం అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్. హోదా కోసం నీతి, నిజాయితీతో ఎవరు పోరాడుతున్నారో ప్రజలు గమనించాలన్నారు. ఎవరి వాదన వారిదే. క్రెడిట్ కోసం పాకులాటలా మారిపోయింది సిట్యువేషన్. కేంద్రం ముగిసిన అధ్యాయమని చెబుతున్నా.. అన్ని పార్టీలు హోదా పల్లవి అందుకుంటూనే ఉన్నాయి. ఇప్పుడు మళ్లీ అదే జరుగుతోంది. మరి హోదా కోసం నిజంగా ఎవరు పోరాటం చేస్తున్నారు..? ప్రజలు ఎవరి వైపు ఉంటారన్నది చూడాలి..!



# నేడు మహారాష్ట్రలో పర్యటించనున్న ప్రధాని

మహారాష్ట్ర, ప్రజాపాలన ప్రతినిధి: ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 12 జనవరి 2024న మహారాష్ట్రను సందర్శిస్తారు. మధ్యాహ్నం 12:15 గంటలకు, ప్రధాని నాసిక్ చేరుకుని అక్కడ 27వ జాతీయ యువజనోత్సవాలను ప్రారంభిస్తారు. ప్రధాని ముంబైలో మధ్యాహ్నం 3:30 గంటలకు అటల్ బిహారీ వాజ్పేయి సెవ్రీ – న్హవా శేవ అటల్ సేతుని, ప్రారంభోత్సవం చేసి సేతుపై ప్రయాణిస్తారు. ప్రధానమంత్రి సాయంత్రం 4:15 గంటలకు, నవీ ముంబైలో బహిరంగ కార్యక్రమంలో పాల్గొని బహుళ అభివృద్ధి ప్రాజెక్టుల , ప్రారంభోత్సవం, జాతికి అంకితం చేయడం మరియు శంకుస్థాపన చేస్తారు.



అటల్ బిహారీ వాజ్‌పేయి సెవ్రీ – న్హవా శేవ అటల్ సేతు

ప్రధాన మంత్రి లక్ష్యం పట్టణ రవాణా మౌలిక సదుపాయాల కల్పన మరియు అనుసంధాన్ని బలోపేతం చేయడం ద్వారా పౌరుల 'ఈజ్ ఆఫ్ మొబిలిటీ'ని మెరుగుపరచడం. ఈ దృష్టికి అనుగుణంగా2016 డిసెంబర్లో ప్రధానమంత్రి వంతెనకు శంకుస్థాపన చేశారు. ఇప్పుడు ముంబై ట్రాన్స్‌హార్బర్ లింక్ (ఎమ్.టి.ఎచ్.ఎల్), ' అటల్ బిహారీ వాజ్పేయి సెవ్రీ – న్హవా శేవ అటల్ సేతు ' నిర్మించబడింది. అటల్ సేతును మొత్తం రూ. 17,840 కోట్ల రూపాయలతో నిర్మించారు . ఇది సముద్రం మీద 16.5 కిమీ పొడవు మరియు భూమిపై 5.5 కిమీ పొడవుతో 21.8 కి.మీ పొడవు 6-లేన్ వంతెన. ఇది భారతదేశంలోనే అతి పొడవైన వంతెన మరియు భారతదేశంలోని పొడవైన సముద్ర వంతెన కూడా. ఇది ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం మరియు నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయాలకు వేగవంతమైన అనుసంధాన్ని అందిస్తుంది మరియు ముంబై నుండి పూణే , గోవా మరియు దక్షిణ భారతదేశానికి ప్రయాణ సమయాన్ని కూడా తగ్గిస్తుంది . ఇది ముంబై పోర్ట్ జవహర్‌లాల్ నెహ్రూ పోర్ట్ మధ్య అనుసంధాన్ని మెరుగుపరుస్తుంది .

నవీ ముంబైలో బహిరంగ ప్రజా కార్యక్రమం

నవీ ముంబయిలో జరిగే ప్రజా కార్యక్రమంలో ప్రధానమంత్రి రూ. 12,700 కోట్ల రూపాయల కంటే ఎక్కువ విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, జాతికి అంకితం మరియు శంకుస్థాపన చేస్తారు .ఈస్టర్న్ ఫ్రీవే యొక్క ఆరెంజ్ గేట్ నుండి మెరైన్ డ్రైవ్‌ను కలుపుతూ అండర్‌గ్రౌండ్ రోడ్ సొరంగంకు ప్రధాన మంత్రి శంకుస్థాపన చేస్తారు. ఈ 9.2 కి.మీ రోడ్ సొరంగం రూ. 8700 కోట్ల కంటే ఎక్కువ వ్యయంతో నిర్మించబడి ముంబైలో ముఖ్యమైన మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు ఆరెంజ్ గేట్ మరియు మెరైన్ డ్రైవ్ మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గిస్తుంది. సూర్య రీజినల్ బల్క్ డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్ట్ యొక్క మొదటి దశను ప్రధాన మంత్రి జాతికి అంకితం చేస్తారు. రూ. 1975 కోట్ల కంటే ఎక్కువ వ్యయంతో అభివృద్ధి చేయబడిన ఈ ప్రాజెక్ట్ మహారాష్ట్రలోని పాల్ఘర్ మరియు థానే జిల్లాలకు త్రాగునీటి సరఫరాను అందిస్తూ సుమారు 14 లక్షల జనాభాకు ప్రయోజనం కలుగజేస్తాది. ఈ కార్యక్రమంలో ప్రధాన మంత్రి దాదాపు రూ. 2000 కోట్ల రైల్వే ప్రాజెక్టులను జాతికి అంకితం చేయనున్నారు . నెరుల్/ బేలాపూర్ నుండి ఖార్కోపర్ మధ్య నడిచే సబర్బన్ సేవలు ఇప్పుడు ఉరాన్ వరకు విస్తరించబడుతున్నందున నవీ ముంబైకి అనుసంధాన్ని మెరుగుపరిచే ' ఉరాన్-ఖార్కోపర్ రైల్వే లైన్ యొక్క ఫేజ్ 2' అంకితభావం వీటిలో ఉంది . ఉరాన్ రైల్వే స్టేషన్ నుండి ఖార్కోపర్ వరకు ఈ.ఎమ్.యూ రైలు ప్రారంభోత్సవ పరుగును కూడా ప్రధాన మంత్రి జెండాఊపి ప్రారంభం చేస్తారు .దేశానికి అంకితం చేయబోయే ఇతర రైలు ప్రాజెక్టులలో థానే- వాషి / పన్వెల్ ట్రాన్స్హార్బర్ లైన్లో నూతన సబర్బన్ స్టేషన్ ' దిఘా గావ్ ' మరియు ఖార్ రోడ్ గోరేగావ్ రైల్వే స్టేషన్ మధ్య నూతన 6వ లైన్ కూడా ఉన్నాయి . ఈ ప్రాజెక్టులు ముంబైలోని వేలాది మంది రోజువారీ ప్రయాణికులకు ప్రయోజనం చేకూరుస్తాయి. శాంతాక్రజ్ ఎలక్ట్రానిక్ ఎగుమతి ప్రాసెసింగ్ జోన్- స్పెషల్ ఎకనామిక్ జోన్ (ఎస్.ఈ ఈ.పి జడ్ – ఎస్.ఈ జడ్ ) లో రత్నాలు మరియు ఆభరణాల రంగం కోసం 'భారత్ రత్నం ' (మెగా కామన్ ఫెసిలిటేషన్ సెంటర్)ను ప్రారంభించనున్నారు . ఇది 3డితో సహా ప్రపంచంలోనే అత్యుత్తమ యంత్రాలతో భారతదేశంలోనే మొట్టమొదటిది. మెటల్ ప్రింటింగ్. ప్రత్యేకంగా సహా ఈ రంగం కోసం శ్రామిక శక్తి నైపుణ్యం కోసం ఇది ఒక శిక్షణా పాఠశాలను కలిగి ఉంటుంది సామర్థ్యం గల విద్యార్థులు. మెగా సీ.ఎఫ్.సీ రత్నాలు మరియు ఆభరణాల వ్యాపారంలో ఎగుమతి రంగాన్ని మారుస్తుంది మరియు దేశీయ తయారీకి కూడా సహాయపడుతుంది. ప్రధాన మంత్రి ఎస్.ఈ ఈ.పి జడ్ – ఎస్.ఈ జడ్ వద్ద కొత్త ఎంటర్‌ప్రైజెస్ సర్వీసెస్ టవర్ (ఎన్.ఈ.ఎస్.టి.)-01 ని కూడా ప్రారంభిస్తారు . ఎన్.ఈ.ఎస్.టి 01 అనేది ప్రస్తుతం ఉన్న స్టాండర్డ్ డిజైన్ ఫ్యాక్టరీ – %×% నుండి పునఃస్థాపన చేయబడే రత్నాలు ఆభరణాల రంగం యూనిట్ల కోసం కొత్త టవర్ పెద్ద ఎత్తున ఉత్పత్తికి మరియు పరిశ్రమ డిమాండ్‌కు అనుగుణంగా రూపొందించబడింది. ఈ కార్యక్రమంలో ప్రధాన మంత్రి నమో మహిళ శశక్తికరణ్ అభియాన్‌ను ప్రారంభిస్తారు. అభియాన్ స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ మరియు ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్‌కు ఎక్స్‌పోజర్ చేయడం ద్వారా మహారాష్ట్ర రాష్ట్రంలోని మహిళలకు సాధికారత కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. మహిళా అభియాన్ రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాల అభివృద్ధి కార్యక్రమాల కలయిక మరియు సంతృప్త ప్రయత్నాలను కూడా చేపడుతుంది .

27వ జాతీయ యువజనోత్సవం

దేశ అభివృద్ధి ప్రయాణంలో యువతను కీలకంగా మార్చడం ప్రధానమంత్రి యొక్క నిరంతర ప్రయత్నం . ఈ ప్రయత్నంలో భాగముగా , నాసిక్‌లో 27వ జాతీయ యువజనోత్సవాన్ని (ఎన్.వై.ఎఫ్.) ప్రధాన మంత్రి ప్రారంభిస్తారు .జనవరి 12వ తేదీన స్వామి వివేకానంద జయంతి సందర్భముగా ప్రతి సంవత్సరం జనవరి 12 నుండి 16వ తేదీ వరకు జాతీయ యువజనోత్సవాలు నిర్వహిస్తారు . ఈ సంవత్సరం ఉత్సవానికి ఆతిథ్యమిస్తున్న రాష్ట్రం మహారాష్ట్ర. ఈ సంవత్సరం ఉత్సవ లక్ష్యం విక్షిత్ భారత్‌ఏ 2047: యువ కే లియే , యువ కే ద్వారా . ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ స్ఫూర్తితో భారతదేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన యువత తమ అనుభవాలను పంచుకోవడానికి మరియు ఐక్య దేశం కోసం పునాదులను బలోపేతం చేయడానికి ఒక వేదికను రూపొందించడానికి ప్రయత్నిస్తోంది . నాసిక్‌లో జరిగే ఫెస్టివల్‌లో దేశవ్యాప్తంగా 7500 మంది యువ ప్రతినిధులు పాల్గొంటారు. సాంస్కృతిక ప్రదర్శనలు, స్వదేశీ క్రీడలు, ప్రకటనలు థీమాటిక్ బేస్డ్ ప్రెజెంటేషన్, యువ కళాకారుల శిబిరం , పోస్టర్ల తయారీ, కథా రచన, యూత్ కన్వెన్షన్, ఫుడ్ ఫెస్టివల్ మొదలైన వివిధ కార్యక్రమాలు నిర్వహించబడతాయి

## ఆడుదాం ఆంధ్రా కబడ్డీలో వడ్లమన్నాడు విజయం



ప్రజాపాలన ప్రతినిధి, గుడ్లవల్లేరు : మండలంలోని వడ్లమన్నాడు గ్రామములో జిల్లా పరిషత్ ఉన్నత పాటశాల నందు ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి పోటిలలో కబడ్డీ పోటీలు 10,11 వ తేది లలో నిర్వహించడం జరిగినది. ఈ పోటీలలో 17 సచివాలయాల జట్లు షెడ్యూల్ ప్రకారం ఒకదానితో మరొకటి తలపడగా గుడ్లవల్లేరు 2, వడ్లమన్నాడు సచివాలయాల జట్లు ఫైనల్ లో పోటీ పడగా వడ్లమన్నాడు సచివాలయం జట్టు గుడ్లవల్లేరు 2 సచివాలయం జట్టు పై 06 పాయింట్ల తేడాతో విజయం సాధించింది. ఈ కార్యక్రమము లో ఎంపిటిసి ఎం .దిలీప్ కుమార్ ,సర్పంచ్ కటికల జ్యోతి ,కొండాలమ్మ గుడి చైర్మన్ శేషం గోపి, వ్యవసాయ మండలి చైర్మన్ పెన్నేరు ప్రభాకర రావు ,మండల పరిషత్ అభివృద్ధి అధికారి దారపు శ్రీనివాస్ ,మండల విస్తరణాధికారి వి.దిలీప్ కుమార్ , గ్రామ పంచాయతీ కార్యదర్శి సి హెచ్ ఉమామహేశ్వరరావు , గ్రామ సచివాలయ, పంచాయతీ సిబ్బంది , మరియు, గ్రామ పెద్దలు , పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొని కార్యకరమమును విజయవంతం చేసినారు

## ఘనంగా ప్రారంభమైన ఎన్‌టిఆర్ టు వైఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు జాతీయస్థాయి ఎండ్లబండలాగుడు పోటిలు



గుడివాడ : ఎన్‌టిఆర్ టు వైఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయస్థాయి ఎడ్ల బండలాగుడు ప్రదర్శనను మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు(నాని) ప్రారంభించారు. గురువారం స్థానిక లింగవరం రోడ్డులోని కే కన్వెన్షన్‌లో ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని), అయన సోదరుడు చిన్నిలు ప్రతి సంవత్సరం నిర్వహించే ఎడ్ల బండలాగుడు పోటిలు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా ఎండ్ల, కోడి పందాలు, ముగ్గుల పోటీలను నిర్వహించడం ఆనవాయితీ అన్నారు. అనతరం ప్రదర్శనలో పాల్గొన్న పశుపోషకులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, ఎంపిపి గద్దే పుష్పరాణి, నాయకులు పాలేటి చంటి, పాలడుగు రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో ఘనంగా రంగవల్లులు పోటీలు



గుడివాడ : తెలుగు భాషా వికాస సమితి ఆధ్వర్యంలో గురువారం ధూళిపాల శేషగిరి తల్లి, కొడాలి విజయ్‌భారతి స్మార్కార్థం షా గులాబ్ చంద్ ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో రంగవల్లులు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయ పరిరక్షణకు తెలుగు భాషా వికాససమితి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అనంతరం రంగవల్లు పోటిలలో విజేతకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాడిపర్తి సునీత, కుమారి పూర్ణిమ, సంధ్య, గ్రంథాలయ అధికారి భీరం వెంకటరమణ, డిఆర్‌బి ప్రసాద్, కొడాలి రామ్మోహనరావు, గాదె మోహన్‌బాబు, భబిత, మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి తరువాత భవిష్యత్తు కార్యాచరణ



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి :స్వచ్ఛంద ప్రసాద్ రాష్ట్ర అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ నర్సింగ్ సంక్షేమ సంఘం ఈ రోజు ప్రెస్ మీట్ నిర్వహించారు. రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా కాంట్రాక్టు వ్యవస్థలోనే మగ్గిపోతున్న నర్సింగ్ అధికారుల సంక్షేమం కోసం, వారి భవిష్యత్తు ఉన్నతంగా ఎదగడం కోసం, ఈ రోజు ఎప్పుడు లేని విధంగా రాష్ట్రంలో ఉన్న నర్సింగ్ సంఘాలన్నీ ఒకే వేదికగా విజయవాడ వస్తున్నాయి. ఈ వేదికలో ఒకే డిమాండ్ రాష్ట్రంలో కాంట్రాక్ట్ లో ఉన్నటువంటి నర్సింగ్ అధికారులు అందరిని కూడా రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులర్ చేయాలి అని అన్నారు . రాష్ట్రంలో ఉన్నటువంటి కాంట్రాక్ట్ నర్సింగ్ సంఘాలన్నీ కూడా నర్సింగ్ సంఘాల వేదికగా ఏర్పాటు చేసుకొని స్ట్రగుల్ కమిటీ పేరుతో భవిష్యత్ కార్యాచరణ చేయబోతున్నాము.సంక్రాంతి పండుగ తరువాత సమావేశమై భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకొని ప్రకటిస్తామని అన్నారు. దయామణి, మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో దాదాపుగా 15 సంవత్సరాల కాలం నుంచి స్టాఫ్ నర్సుల సమస్యలను నేటికీ పరిష్కరించబడలేదని అన్నారు .సమావేశంలో జి.దయామణి, ఆంధ్రప్రదేశ్ స్టేట్ అవుట్ సోర్సింగ్ %ఉ%కాంట్రాక్ట్ నర్సింగ్ యూనియన్ ప్రెసిడెంట్, పోలి బత్తిన శ్రీనివాస్, కాకినాడ జిల్లా ప్రెసిడెంట్ ఏపీ నర్సింగ్ సంఘం,సూర్య సుమన్,ఆంధ్రప్రదేశ్ కాంటాక్ట్ స్టాఫ్ నర్సింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఒంగోలు , ఎం. చిన్నారి ఈస్ట్ గోదావరి జిల్లా సెక్రెటరీ ఆంధ్ర ప్రదేశ్ నర్శింగ్ సంఘం , డైరెక్ట్ మెడికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్, నేషనల్ హెల్త్ మిషన్, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ , స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్త కుంటుబానికి ఎన్నారైల అర్థిక సహాయం రూ 9లక్షలు వితరణ అభినందనీయం: టిడిపి ఇన్‌చార్జి వెనిగండ్ల



గుడివాడ : ఇటివల మృతి చెందిన టిడిపి కార్యకర్త మెండెంపూడి కిరణ్ కుటుంబానికి టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో ఎన్నారై టిడిపి తరఫున గురువారం రూ. 9లక్షల 38 వేలరూపాయల చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ అడుసుమిల్లి కృష్ణప్రియ, గుత్త గంగాధర్‌లతో కలసి వెనిగండ్ల రాము మాట్లాడుతూ కిరణ్ కుమార్తె చదువుకు తమ వంతు సహయం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లింగం ప్రసాద్, కొల్లి సుధాకర్, అందుగుల యేసుపాదం, తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్దాల కలను నెరవేర్చిన తహసీల్దార్ కు ఘన సన్మానం

**పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి,ఘనంగా సన్మానించిన తోటవారిపాలెం వాసులు**



చీరాల, జనవరి 11, ప్రజాపాలన : దశాబ్దాల కల నెరవేర్చి పట్టాలు పంపిణీ చేయడంలో కృషిచేసిన తహసిల్దార్ జీవిగుంట ప్రభాకరరావు ను, తోటవారిపాలెం వాసులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తోటవారిపాలెం గ్రామపెద్దలు మాట్లాడుతూ, దశాబ్దాల కల నెరవేరిం దని, ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తిని, వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ ని, తహసిల్దార్ ప్రభాకర్‌రావు ను, తమ జీవితాంతం మరువలే మని, జీవితాంతం రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు. తహసిల్దార్ ప్రభాకర్ రావుకు స్వీట్స్ తినిపించి, పుష్పగుచ్ఛం అందజేసి, శాలు వా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తోటవారిపాలెం గ్రామ పెద్దలు, చీరాల ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన చీరాల చిచ్చరపిడుగులు

**తైక్వాండో పోటీలలో చీరాల క్రీడాకారుల విశేష ప్రతిభ.**
**కోచ్ సలావుద్దీన్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన క్రీడాకారులు**



చీరాల, జనవరి 11, ప్రజాపాలన : ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని, మార్కాపురం రాక్వెల్ స్కూల్ లో, ఈనెల 7వ తేదీన నిర్వహించిన 37వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్, క్యాడేట్, జూనియర్స్, సీనియర్స్ బాల, బాలికల జిల్లా స్థాయి తైక్వాండో ఛాంపియన్ షిప్ 2024 క్రీడా పోటీల లో, కోచ్ సలావుద్దీన్ వద్ద శిక్షణ పొందిన చీరాల క్రీడాకారులు, విశేష ప్రతిభ కనబరిచి పతకాల పంట పండించారు. జిల్లా స్థాయిలో విశేష ప్రతిభ కనబరచడమే కాకుండా, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై చీరాల చిచ్చర పిడుగులు అనిపించుకున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా లోని వివిధ మండల, పట్టణ ప్రాంతాల నుండి 136 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడా పోటీలకు ముఖ్య అతిథులుగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తైక్వాండో వైస్ ప్రెసిడెంట్ షేక్.అబ్దుల్ సలాం, ప్రకాశం జిల్లా ట్రెజరర్ ఎస్‌డి.సలావుద్దీన్, రాక్వెల్ స్కూల్ ప్రిన్సిపాల్ సందీప్‌చక్రవర్తి లు హాజ రై, పోటీలను పర్యవేక్షించారు. ఈ పోటీలలో చీరాల నుండి 47 మంది క్రీడాకారులు పాల్గొనగా, అందులో 18 మంది బంగారు పతకాలను, 13 మంది రజత పతకాలను, 9 మంది కాంస్య పతకాలను సాధించి, చీరాల సత్తా చాటారు. సబ్ జూనియర్ కేటగిరీ లో, సిహెచ్.విజయ్ కుమార్, షేక్. సోహెల్, ఎస్.జస్వంత్, దుర్గారావు, ఆర్.విపుల్ కృష్ణ, ఎం.లీలా మాధవ్, శరత్, తను శ్రీ, మేఘన, షేక్. హప్స తదితర క్రీడా కారులు, విశేష ప్రతిభ కనబరిచి, ఈనెల 20, 21వ తేదీలలో, నంద్యాలలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించి, చీరాల ఖ్యాతి ని రాష్ట్రవ్యాప్తంగా చాటిచెప్పారు. వీరికి శిక్షకులుగా వ్యవహరించిన కోచ్ లు ఎస్‌డి.సలావుద్దీన్, సిహెచ్.వెంకట ప్రసాద్, పి.ప్రశాంత్ బాబు ల ను, క్రీడాకారుల తల్లిదండ్రులు, పాఠశాల అధ్యాపకులు, అభినందించి, ఇంతటి ఘన విజయాన్ని సాధించినందుకు హర్షాన్ని వ్యక్తం చేశారు.

## వికాస్ రెయిన్‌బో స్కూల్‌లో ఘనంగా సంక్రాతి సంబరాలు



గుడివాడ : వికాస్ రెయిన్‌బో స్కూల్‌లో సంక్రాంతి పండుగ సందర్భంగా గురువారం సాంప్రదాయక ఆటల పోటీలు నిర్వహించారు. వికాస్ రెయిన్‌బో స్కూల్‌లో విద్యార్థులు రంగు రంగుల రంగువల్లులు, సంక్రాంతి పాటలు పాడి, భోగి మంటలు, గంగిరెద్దుల సన్నాయి వాయిద్యాలు, ముత్యాల ముగ్గులు, గుమ్మడిపూలు, గొబ్బిళ్ళు, చిన్నారుల ఆనందోత్సాహాలు, చిన్నారులు సంప్రదాయ వస్త్రధారణల మధ్య పాఠశాలలో సంక్రాంతి సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ పి.రామచంద్రశేఖర్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి చర్యలు



భీమవరం, జనవరి 11 (ప్రజాపాలన ప్రతినిధి) : భీమవరం నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి పటిష్ట చర్యలు తీసుకోవడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలంలో ఆదిత్య కాలేజీ నుండి కొమరాడ, అనాకోడేరు వరకు రూ 3 కోట్ల నిధులతో నిర్మించే సీసీ, బీటీ రోడ్డు నిర్మాణానికి గురు వారం ఆయన అనాకోడేరు గ్రామంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి రోడ్డును అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. దీనిలో భాగంగా భీమవరం నుండి లోసరి వరకు ఏడు కోట్లతో నిర్మించే రోడ్డుకు సంబంధించిన పనులు త్వరలో మొదలు పెడతామని అన్నారు. మిగిలిన రోడ్ల పనులు కూడా కొన్ని జరుగుతున్నాయని, మరి కొన్ని పనులను పండుగ వెళ్లిన తర్వాత ప్రారంభించడం జరుగు తుందని అన్నారు. కొన్ని రోడ్లుకు సంబంధించి ప్యాచ్ వర్క్ కూడా చేస్తున్నామని అన్నారు. భీమవరం నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తున్నామని దీనిలో ఎటువంటి సందేహం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, జడ్పిటిసి కాండ్రేగుల నరసింహారావు, ఏఎంసి మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, ఆర్ అండ్ బి ఈఈ లోకేశ్వరరావు , డిఈ రామరాజు, తాసిల్దార్ వై రవికుమార్, గ్రామ సర్పంచ్ జుత్తిగ కనకదుర్గ వరప్రసాద్, ఎంపీటీసీ మైనపు వెంకటేశ్వరరావు, గ్రామ అభివృద్ధి కమిటీ నాయకులు అల్లూరి రవికుమార్ రాజు, నంబూరి వెంకట కృష్ణంరాజు, యర్రంశెట్టి కృష్ణమూర్తి, పెచ్చేటి సత్యనారాయణ, తానింకి బంగారయ్య, చినమిల్లి వెంకట రాయుడు, చినమిల్లి నాగన్న, కొట్టి కుటుంబరావు, జవ్వాది గణేష్ పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులకు ప్రభుత్వం షోకాజ్ నోటీసులు



ప్రజాపాలన ప్రతినిధి, గుడ్లవల్లేరు : వివిధ డిమాండ్ల నెరవేర్పు కొరకు సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులకు ప్రభుత్వం షోకాజ్ నోటీసులు పంపింది. గత 29 రోజులుగా సమ్మె చేస్తూ విధులకు హాజరు కాకుండా, బాధ్యతలు విస్మరించారంటూ ఉద్యోగం నుండి ఎందుకు తొలగించకూడదో 10 రోజుల్లో సంజాయిషీ తెలపాలంటూ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారులు నోటీసులు పంపారు. కార్యకర్తలు, సహాయకులు అందుబాటులో లేకపోవడంతో వారి ఇళ్ళకు, అంగన్వాడీ భవనాలకు రెవిన్యూ అధికారులు సదరు నోటీసులను అంటించారు. నోటీసుల్లో అంగన్వాడీల డిమాండ్లలో ఉద్యోగ గరిష్ట వయోపరిమితి 62 ఏళ్ళకు, పదోన్నతి వయో పరిమితి 45 నుండి 50 ఏళ్ళకు పెంచుతూ, ప్రయాణ, కరవు భత్యంల బిల్లులు నెలవారీ చెల్లింపుకు ఆదేశాలిస్తూ, ఉద్యోగ విరమణ భృతిని లక్షకు పెంచుతూ, నిర్వహణా సామాగ్రి కొనుగోలుకు, భవనాల మరమత్తులకు, విద్యుత్ ఛార్జీల చెల్లింపుకు బడ్జెట్ విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు, అదేవిధంగా గ్రాట్యుటీపై కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలనుబట్టి నిర్ణయం వుంటుందని, యిప్పటికే దేశంలోనే ఎక్కువ గౌరవ వేతనం యిస్తున్న ప్రధాన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటని, మంత్రుల కమిటీ, కలెక్టర్లు విజ్ఞప్తి చేసినా సమ్మె విరమించకపోవడం ప్రజల ఆహార భద్రత, పోషకాహార లోపాలను అత్యవసరంగా పరిగణించామని నోటీసుల్లో పేర్కొన్నారు. **మా ఉద్యోగాలు తీయడమంటే మమ్ములను చంపడమే : అంగన్వాడీ ఉద్యోగులు**: గర్భిణీ, బాలింతల, చిన్నారుల ఆహార పోషణ, ఆరోగ్య సంరక్షణకే తమ జీవితాలు అంకితం చేసుకోబట్టే నిర్వహణా ఖర్చులు ముందస్తుగా నెలల తరబడి భరించామని, ప్రభుత్వ ఆదేశాలను వహిస్తూ రాత్రనక, పగలనక ఆరోగ్యాలను, కుటుంబాలను పట్టించుకోకుండా పనిచేసామని, పెరిగిన నిత్యావసర ధరలతో కుటుంబ పోషణ కష్టమై వేతనాలు పెంచమని బ్రతిమిలాడితే సామరస్యంగా పరిష్కరించక, మా మొర వినకుండా మా పేద బ్రతుకులను నెల రోజులుగా రోడ్డుపై పడవేసి, నేడు ఉద్యోగాలు తీసేస్తామంటూ నోటీసులిచ్చి బెదిరించడం ఏమిటని అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు కన్నీటి పర్యంతం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.

## ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలియజేసిన అంగన్వాడీలు



నందిగావం జనవరి 11 ప్రజా పాలన ప్రతినిధి: రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీల సమస్యల పరిష్కారానికై గత 31 రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్నారు పట్టణంలో కూడా అంగన్వాడీ సిబ్బంది 31 రోజులుగా నిరసన కార్యక్రమాలు వినూత్న రీతిలో తెలియజే యడం జరుగుతుంది. 31 వ రోజు గురువారం ఒంటి కాలిపై నిలబడి వారి నిరసన తెలియజేశారుఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె. గోపాల్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్య లు 31 రోజు నుంచి చేస్తున్న సమస్యల పరిష్కరించ కుండా కాలయాపన చేస్తుందన్నారుదేశంలో ఎక్కడా లేని విధంగా అంగన్వాడీల మీద ఎస్మా చట్టం తీసు కొచ్చి అంగన్వాడీ ఉద్యోగులను తీసేస్తామని నోటీసు లు ఇస్తున్నారు. సమస్యలు పరిష్కరించకుండా అంగ న్వాడీల చేస్తున్న ఉద్యమాన్ని నిర్బంధాలు పెట్టి అం గన్వాడీల మీద భయబ్రాంతులకు గురి చేస్తా ఉన్నా రు రాష్ట్ర ప్రభుత్వం మంత్రులు అధికారులు తక్షణమే అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాం. అన్నారుఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నందిగామ ప్రాజెక్టు కార్యదర్శి కొల్లి సరళ, మహాలక్ష్మి, వెంకట్రావమ్మ , సుజాత,వేణు, లక్ష్మి, పిచ్చిమ్మ, వనిత, రాణి, ఖాచ్య యిని, విజయ ,దుర్గ , తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛభారత్ కార్మికుల గోడు పట్టదాలి



20 నెలల పెండింగ్ వేతనాలు రాక కార్మికుల పరిస్థితి అగోమ్యగోచరం సిపిఐ బద్వేల్ రూరల్ కార్యదర్శి నాగ దాసరి ఇమ్మానుయేలు స్వచ్ఛ భారత్ కార్మికులతో పనిచేయించుకోవడంలో ఉన్న శ్రద్ధ వారికి వేతనాలు ఇవ్వడంలో ఉండదా అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను సిపిఐ బద్వేల్ రూరల్ కార్యదర్శి నాగదాసరి ఇమ్మానియేల్ సూటిగా ప్రశ్నించారు. గురువారం ఉదయం 10 గంటలకు బద్వేల్ మండలం పది పంచాయతీలలో పనిచేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికులు ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా .. అనంతరం ఎంపీడీవో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ బద్వేల్ రూరల్ కార్యదర్శి నాగదాసరి ఇమ్మానుయేలు మాట్లాడుతూ:-గ్రామాలలో అతి తక్కువ జీతంతో క్లీన్ అండ్ గ్రీన్ గా చేసే స్వచ్ఛభారత్ కార్మికులకు 20 నెలల నుండి వేతనాలు చెల్లించకపోవడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు 2022వ సంవత్సరం స్వచ్ఛభారత్ కార్మికులకు పదివేల వేతనం ఇవ్వాలని 680 జీవో విడుదల చేసినప్పటికీ అది ఇప్పటికి కూడా అమలు కాకపోవడం దౌర్భాగ్యం అన్నారు కనీసం ఈ 6000 వేల వేతనం అయిన ఇస్తున్నారా అంటే 20 నెలలుగా ఇవ్వడం లేదు వారి పోషణ ఎలా జరగాలని వారన్నారు అధికారులను అడిగితే పైనుంచి డబ్బులు రావడం లేదు మేము ఏమీ చేయలేని పరిస్థితి అంటున్నారు సర్పంచుల నిధులనుండి రావాల్సిందే వారు మాకే రావడం లేదు మేము ఎలా వేయాలి అంటున్నారు ఇక మేము చేయగలిగింది ఏమీ లేదని అధికారులు చేతులెత్తేస్తున్నారు. ఈ రాష్ట్రంలో ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు ఇచ్చిన హామీలను నెరవేర్చలేనందునే అంగన్వాడీలు కానీ మున్సిపల్ వర్కర్స్ కానీ రోడ్డు మీదికి వచ్చి సమ్మె చేయాల్సిన పరిస్థితి వచ్చింది కనీసం చెత్త పూడ్చేవారికి కూడా 20 నెలలుగా వేతనాలు చెల్లించ లేదంటే ఇంతకంటే దౌర్భాగ్యమైన ప్రభుత్వం ఉందా అని ఆయన సూటిగా ప్రశ్నించారు కనీసం సంక్రాంతి పండుగ సందర్భంగా అయినా స్వచ్ఛభారత్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛభారత్ కార్మికులు కూడా సమ్మె చేయవలసిన పరిస్థితి వస్తుందని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. స్వచ్ఛభారత్ కార్మికులు.ఆనందరావు కళ్యాణ్ శేఖర్ విల్లయ్య గోపయ్య ఓబయ్య ప్రవీణ్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

# మహోన్నత వ్యక్తి పవన్ కళ్యాణ్



నరసాపురం, జనవరి 11 (ప్రజాపాలన ప్రతినిధి) :జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం బుధవారం స్థానిక నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యుడు, తెదేపా- జనసేన రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యుడు, నరసాపురం నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు అలజంగి ఉదయ్ కుమార్ పాల్గొని జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలకు పలు సలహాలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మహోన్నత వ్యక్తి, మానవతావాది అని అటువంటి వ్యక్తికి పార్టీ నాయకులు, కార్యకర్తలు అండగా నిలిచి ఆయనను ముఖ్యమంత్రిని చెయ్యాలని పిలుపునిచ్చారు. నియోజక వర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ గొప్ప వ్యక్తి అని పార్టీ శ్రేణులు ఆయనకు అన్ని విధాలుగా అండగా నిలిచి ఎమ్మెల్యేగా గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, ఆకన చంద్రశేఖర్, సీనియర్ నాయకులు జక్కం బాబ్జి, వర్ధనపు ప్రసాద్, వలవల నాని, కొల్లాటి గోపీకృష్ణ, వాతాడి కనకరాజు, బందెల రవీంద్ర, గంటా కృష్ణ, నిప్పులేటి తారకరామారావు, గుబ్బల మార్రాజు, కోపల్లి శ్రీను, ఇంజేటి దానం, బొమ్మిడి సునీల్, వాతాడి రమేష్, బందెల ఎలీషా, అందే దొరబాబు, పేరు పాలెం వెంకన్న, పులపర్తి సూర్యనారాయణ, కొట్టు రామాంజనేయులు, బళ్ల హనుమంతు, కారుమంచి జీవరత్నం, మేడిది ప్రభాకర్, రావూరి సురేష్, బొమ్మిడి సునీత, తోట అరుణ, బొమ్మిడి సూర్యకుమారి, కొప్పాడి కృష్ణవేణి, పోలిశెట్టి నళిని, అంబటి అరుణ, తిరుమాని సీతామహాలక్ష్మి, సముద్రాల సత్యవాణి, బొక్కా చంటి, పిప్పళ్ల సుప్రజ, వలవల సావిత్రి పలువురు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# ఉరైన వేయండి.. జీతాలైనా పెంచండి..



బద్వేలు, ప్రజాపాలన ప్రతినిధి: 31వ రోజు సమ్మె యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్, సిఐటియు జిల్లా కార్యదర్శి . నాగేంద్రబాబు లుమాట్లాడుతూ జనవరి 11వ తేది గురువారంస్థానిక బద్వేలు సమగ్ర శిశు అభివృద్ధి అధికారిని (సిడిపిఓ) కార్యాలయం వద్ద అంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరి ష్కరి ంచాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) బద్వేల్ ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో 31వ రోజు రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఉరి తా ల్లతో నిరసన అతి తక్కువ వేతనం పొందుతున్న అంగన్వాడీ టీచర్లు, ఆయాల వేతనాలు పెంచడానికి ప్రభుత్వం నిరాకరించడం అమానుషమని, దశాబ్దాల పాటు పనిచేసిన వారికి గ్రాట్యుటీ, పెన్షన్ సౌకర్యం లేకపోవడం సిగ్గుచేటని, కోర్కెల పరిష్కారానికై గడచిన 30రోజులుగా నిరవదిక సమ్మె చేస్తున్న ముఖ్యమంత్రిలో, ప్రభుత్వంలో ఉలుకు పలుకు లేదని,సమ్మెను ఉక్కుపాదంతో అణిచివేయడానికి ప్రయత్నం చేయటం సబబు కాదని, సమ్మెపై ఏస్మా ప్రయోగించడం దుర్మార్గమని,ప్రభుత్వం, ముఖ్యమంత్రి అంగన్వాడీలకు ఇచ్చిన మాట తప్పి వంచిచారని, ఉద్యోగులను తొలగిస్తామని బెదిరించడం సరైంది కాదని, అంగన్వాడీల సమ్మెకు లబ్ధిదారులు, ప్రజలు, సంఘాలు, రాజకీయ పక్షాల మద్దతు ఉందని, సమ్మె భవిష్యత్తులో మరింత ఉదృతం అవుతుందని, అంగన్వాడీల న్యాయమైన కోరికలు అంగీకరించి,నిర్బంధ చర్యలు విడనాడి ముఖ్యమంత్రి గారి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో. సిఐటియు జిల్లా కార్యదర్శి %ఎ%. శ్రీనివాసులు డిఫి జిల్లా అధ్యక్షులు.చిన్ని డిఫీ నాయకులు సరీఫ్,సురేంద్ర, గురయ్యా,వ్యవసాయ కార్మిక సంగం నాయకులు కదిరయ్య సిఐటియు నాయకులు రాజగోపాల్ ఐద్వా అనంతమ్మ, నాగమ్మ అంగన్వాడీ నాయకురాలు సుభాషిణి హుసేనమ్మ జయప్రద, అరుణమ్మ, రాధమ్మ, సత్యవతి, విజయమ్మ, కళావతి, ఉమాదేవి, మహాలక్ష్మి, తులసమ్మ ,కృష్ణవేణి ,ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యంతర భృతి ప్రకటించాలి




ప్రజా పాలన ప్రతినిధి :కలసపాడు మండలం మండల విద్యాశాఖాధికారి వారి కార్యాలయం వద్ద APTF-257 సంఘం కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ఉపాధ్యక్షులు E.బాలజోజి గారు మాట్లాడుతూ జూలై 2023 నుంచి 12 వ PRC అమలు కు ప్రభుత్వం కమిటీ వేయడం జరిగినది. ఇంతవరకు కమిటీ రిపోర్టు పై తితి లేదు గతి లేదు ఈ లోపల రాష్ట్రం లోని ఉద్యోగ ఉపాధ్యాయ పింఛన్ దారులకు వెంటనే మధ్యంతర భృతి (IR) ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..... ఎంతో కాలంగా పెండింగ్ లో వున్న ప్రావిడెంట్ ఫండ్, ఎ. పి. ఎల్. ఐ. జి. లోన్లు PRC బకాయిలను, సరెండర్ లీవు బిల్లులు, కరువు భత్యం బకాయిలను వెంటనే చెల్లించాలని మండల అధ్యక్షులు కె. కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు... ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు జి. బాల ఓబయ్య, ఆర్థిక కార్యదర్శి బి. ప్రభాకర్, కిరణ్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, వెంకట సుబ్బయ్య, గురయ్య మరియు ఉపాధ్యా యులు పాల్గొన్నారు

## బాబు షూరిటీ -భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో శ్రీరాం రాజగోపాల్ తాతయ్య శ్రీరాం సుబ్బారావు



జగ్గయ్యపేటజనవరి11 ప్రజాపాలనప్రతినిధి: పట్టణంలో21వార్డ్ లోబాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని స్థానిక తెదేపా నేతలతో కలిసి టిడిపి జాతీయ కోశాధికారి నియోజకవర్గం తెలుగుదేశం పా ర్టీ ఇన్చార్జ్ శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పట్టణ మా జీ మున్సిపల్ చైర్మన్ శ్రీ శ్రీరాం సుబ్బారావు 21వార్డ్ కౌన్సిలర్ గెల్లా సంధ్యరాణి వైకుంఠేశ్వరరావు పాల్గొ ని ఇంటింటికి తిరిగి భవిష్యత్తుకు గ్యారెంటీ బాండ్లను పంపిణీ చేసి,తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చే పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట పట్టణ తెలుగుదేశం పా ర్టీ అధ్యక్షులు మేకా వెంకటేశ్వర్లు, బిసి నాయకులు క ర్రీ చిన్న, కౌన్సిలర్ నాగరాజు, కర్ల జోజి, నకిరికంటి వెంకట్,ఇర్రి నర్సింహారావు. మొగిలి శ్రీనివాస్. పున్న ఉపేంద్ర. పునుగుపాటి పుల్లయ్య, చింతా శేషానందం బాబ్జీ,గంజ నబోయినశ్రీను,మా ర్తీఅచ్చయ్య,శివ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ సంబరాలులి




కారంపూడి... జనవరి11..ప్రజాపాలన... ప్రతినిధి... మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలో శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కిలారి హనుమంతరావు మాస్టర్ ఆధ్వర్యంలో ఓపిచర్ల హైస్కూల్ లో ఐదు రోజులపాటు సంక్రాంతి పండుగ సం బరాలు జరుగుతున్నాయి మొదటి రోజు కబాడీ రెండవ రోజు వాలీ బాల్ మూడవరోజు మహిళలకు కుర్చీలాటలు మరియు లెమన్ స్పూన్ నాలుగవ రోజు ముగ్గుల పోటీలు 5వ రోజు కబాడీ వాలీబాల్ సీనియర్స్ కు పోటీలు జరుగుతాయని గ్రామ నాయకులు కిలారి పవన్ తెలియజేశారు ఐదు రోజులపాటు గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేస్తారని మరియు గురువారం కబాడీ ఆట లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జగజీవన్ రావ్ భవన్ ను జగనన్న వాక్ వేలను పరిశీ లించిన ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



నందిగామ జనవరి 11 ప్రజా పాలన ప్రతినిధి పట్టణం లోరూ. 22 లక్షల వ్యయంతో ఆధునికరించిన జగజ్జీవ న్ రామ్ భవన్ ను - రూ. 60 లక్షల వ్యయంతో నిర్మిం చిన స్ట్రోమ్ వాటర్ డ్రైనేజ్..డా"జగనన్న వాక్ వేను శుక్రవారం ప్రారంభిస్తున్న నేపథ్యంలో వాటిని ఎమ్మె ల్సీ మొండితోక అరుణ్ కుమార్ పరిశీలించారుఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రివర్యులు జోగి రమేష్, ప్ర భుత్వ విప్ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, ఎ మ్మెల్సీ రుహుల్లా, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చై ర్మన్ షేక్ ఆసిఫ్ తదితరులు హాజరవుతున్నారు అ ధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లలో.రెండేళ్లు కరోనా రూపంలో వృధాగా పోయినమిగిలిన రెండున్నరేళ్ల కాలంలోనే పట్టణంలో అనేక అభివృద్ధి పనులు చే సాం.. రూ. 16 కోట్లతో మేజర్ డ్రైనేజీల నిర్మాణాలు, సిఎస్ఆర్ నిధుల సహకారంతో రామన్నపేట - చందర్ల పాడు రోడ్ల విస్తరణ, గాంధీ సెంటర్ అభివృద్ధి, రూ. 1 కోటి అంచనా వ్యయంతో సీఎం రోడ్డు విస్తరణ, నగర పంచాయతీని మున్సిపాలిటీగా అప్గ్రేడ్, రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు, 2 అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లు, కేంద్రీయ విద్యాలయం - వంద పడకల ఆసుపత్రి మంజూరు, శివాలయం అ భివృద్ధి, సిసి రోడ్ల నిర్మాణాలతో పాటు ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు మంజూ రు చేయించి అభివృద్ధి పనులు చేపట్టామని ఈ సందర్భంగా ఆయన తెలిపారుఈ కార్యక్రమాల్లో మున్సి పల్ కమిషనర్ డాక్టర్ జయరాం, ఏఈ ఫణి శ్రీనివాస్, ముస్లిం చైతన్య వేదిక అధ్యక్షులు దుబాయ్ కరిము ల్లా, దళిత చైతన్య వేదిక అధ్యక్షులు సజ్జన్ రావు, కౌ న్సిలర్ యాకూబ్ అలీ, నాయకులు పారుపల్లి హరి బాబు తదితరులు పాల్గొన్నారు

## గ్రామ పంచాయతీలో సంక్రాంతి సంబరాలు



గోకవరం ప్రజా పాలన జనవరి 11: మండల కేంద్రమైన గోకవరం గ్రామ పంచాయతీ ఆవరణలో పంచాయతీ కార్యదర్శి టంకాల శ్రీనివాసరావు గ్రామ సర్పంచ్ కొమరం శ్రావణి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. బొబ్బెమ్మలు భోగిమంటలతో కోడి పందాలు గంగిరెద్దు ఆటలతో ఎంతో అంగరంగగా సంక్రాంతి పండుగ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పద్మజ్యోతి. ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, మాజీ ఎంపీటీసీ పులపర్తి బుజ్జి, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

**సంపాదకీయం**

**శుక్రవారం 12, జనవరి 2024**

# తిరగబడ్డ జగనన్న బాణం

కాలం కలిసిరాకపోతే ఏకు మేకై గుచ్చుకుంటుంది, తాడు పామై కరుస్తుందని అంటారు. ఒకే ఒక్క అవకాశం ఇవ్వాలని అడిగి, అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి పదవీకాలం చివరలో జరుగుతున్న పరిణామాలు చూస్తే ఈ మాట నిజమని అనిపిస్తుంది. ఇప్పుడు ఆయనను ప్రతికూల పవనాలు ఒకటొకటిగా చుట్టుముడుతున్నాయి. ఒకపక్క దిశానిర్దేశం లేని అభివృద్ధి నమూనాతో ఖజానాను గుల్లచేస్తూనే, మరోపక్క ఇదేమి తీరని ప్రశ్నిస్తున్న అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయుడును అడుగడుగునా అవమానించి, అక్రమంగా అరెస్టు చేయడం పట్ల ప్రజాగ్రహం పెల్లుబుకడం ఇందుకు నిదర్శనం. రాష్ట్ర ప్రజల మేలు కోసం లోకేష్ జరిపిన పాదయాత్ర యువగళానికి వచ్చిన స్పందన ఇందుకు తార్కాణం. రాష్ట్ర ప్రజలు గ్రహించినట్లే అన్న నిజస్వరూపం పూర్తిగా గ్రహించిన వైఎస్ షర్మిల కదుపుతున్న పావులు కూడా రాష్ట్రంలో ఆమె రాజకీయ భవితకు ప్రబల సూచికగా నిలుస్తున్నాయి. జైల్లో ఉన్న జగనన్న వదిలిన బాణంగా చెప్పుకుని ప్రచారంలో పాల్గొన్న షర్మిలకు, ఆ తర్వాత ఏపీ ప్రజల్లాగానే తత్త్వం బోధపడి, తిరగబడడంతో రాజకీయం రసవత్తరంగా మారింది. తన తండ్రి జీవితాంతం సేవలందించిన కాంగ్రెస్ పార్టీలో తన వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని విలీనం చేస్తూనే రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆమె ప్రకటించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో భూస్థాపితమైన కాంగ్రెస్ పునరుజ్జీవంలో షర్మిల క్రియాశీల పాత్ర పోషించి పార్టీకి పూర్వవైభవం సాధిస్తారన్న నమ్మకంతో కాంగ్రెస్ క్యాడర్ ఉంది. తెలంగాణలో ఎన్నో సంక్లిష్ట పరిస్థితుల మధ్య, సీనియర్ల నిరసనల నడుమ తాను ఎంతో నమ్మకంతో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ బాధ్యతలు అప్పగించిన రేవంత్ రెడ్డి సృష్టించిన విజయ ప్రభంజనంతో స్ఫూర్తిపొందిన అధిష్ఠానం ఇప్పుడు ఏపీలో కూడా షర్మిలతో ఒక ప్రయోగం చేయడానికి సిద్ధమయింది. వైఎస్ రాజశేఖర రెడ్డి కూతురుగా షర్మిల పేరు రెండు రాష్ట్రాలలో సుపరిచితం కావడం, ఆమె రాజకీయ జీవితం స్వచ్ఛంగా ఉండడంతో కాంగ్రెస్‌కు ఇంతకు మించిన నేత దొరకని పరిస్థితి. జగన్ అభ్యున్నతి కోసం తన వంతు కృషి చేసినా, అధికార దాహం, అహం ముందు ఓడిన ఆమె ఇన్నాళ్లూ అంతఃపురానికి పరిమితమైన అనేక గుట్టుమట్లను బయటపెట్టి సొంత బలాన్ని పెంచుకునే అవకాశం ఉంది. తెలంగాణలో విజయం ఇచ్చిన స్ఫూర్తితో కాంగ్రెస్ నాయకత్వం షర్మిలను జగన్‌పై ప్రధాన అస్త్రంగా వాడుకునే అవకాశం ఉంది. ఇది కాంగ్రెస్ పునరుజ్జీవనానికి ఉపకరించే చర్య. ఇంతకాలం పార్టీని నమ్ముకొని ఉన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు స్థైర్యం ఇచ్చే పరిణామం. జగన్ వదలిన బాణం ఆయనకే గురిపెడితే, ఇన్నాళ్లూ ఆయన పాలనలో అఘాయిత్యాలను, అక్రమాలను కష్టనష్టాలకోర్చి ఎండగట్టిన టీడీపీ జనసేన కూటమి వాదనకు బలం చేకూరి, కూటమి మరింత బలపడి అధికారానికి చేరువ కావడానికి అవకాశాలు బలపడతాయనడంలో సందేహం లేదు. ప్రజావ్యతిరేకతను అనుకూలంగా మలుచుకుని షర్మిల గట్టిగా కృషిచేస్తే జగన్ పార్టీని తోసిరాజని స్వల్పకాలంలోనే ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన పోటీ తెలుగుదేశంజనసేన కూటమికి, కాంగ్రెస్‌కు మధ్య మారడం పెద్ద కష్టం కాకపోవచ్చు. రాష్ట్ర ప్రజలు ప్రస్తుతం జగన్ పాలన చూస్తున్నారు. అంతకుముందు చంద్రబాబు పాలనను చూశారు. రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలో చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలు, రాజధాని ఏర్పాటు, పారిశ్రామిక ప్రగతి కోసం తపన పడిన తీరు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి చేసిన కృషి, సంక్షేమ రంగంలో చేపట్టిన కార్యక్రమాలను ప్రజలు గుర్తుచేసుకుంటున్నారు. జగన్ పాలనను, చంద్రబాబు పరిపాలన తీరును బేరీజు వేసుకుంటున్నారు. కక్ష సాధింపు చర్యలతో సాగిన జగన్ పాలనకంటే, ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా సాగిన చంద్రబాబు పాలన ఉత్తమమనే ఆలోచనకు వస్తున్నారు. అందుకే అధికార పక్షంలో గుబులు మొదలైంది. జగన్ పట్ల ప్రజల ఆదరణ తగ్గుతుందనే సంకేతాలు వెలువడుతుండటంతో పలువురు సీనియర్లు పార్టీని వీడేందుకు సిద్ధపడుతున్నారు. ఇప్పటికే కొంత మంది పార్టీకి దూరమయ్యారు. అధికారంలోకి రావడానికి ముందు జగన్ జరిపిన పాదయాత్రలో చేసిన వాగ్దానాలు భంగమయిన తీరు ప్రజలను తీవ్ర నిరాశపరిచింది. డబ్బు పడేస్తే అభివృద్ధి జరిగినట్లేనన్న ధోరణిని జగన్ కూడా త్రికరణ శుద్ధిగా నమ్మడంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఘోరంగా కుంటుపడింది. పాలనలో పారదర్శకత లేకపోగా, అన్ని వ్యవస్థలు అస్థవ్యస్తం కావడం ప్రజలను కలవరపరుస్తోంది. ఎంతో ఘన చరిత్ర ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు కనీసం రాజధాని లేని రాష్ట్రంగా ముద్రపడడంతో ప్రజలు కుములుతున్నారు. ప్రభుత్వం తీసుకునే అన్ని నిర్ణయాలూ న్యాయస్థానాల తలుపు తట్టేవిగానే ఉండడం, రాజధాని రైతులు సుదీర్ఘ పోరాటం చేసినా పాలకుడిలో కించిత్ సానుభూతైనా లేకపోవడం ప్రజలను తీవ్రంగా బాధించింది. చంద్రబాబు అక్రమ అరెస్టుతో రాష్ట్రంలో దారుణ పాలన పరాకాష్ఠకు చేరుకున్నట్లయ్యింది. ఇదిలావుంటే రాజకీయాల్లో మార్పు రావాలని, ప్రజా సంక్షేమమే పాలకుల ధ్యేయం కావాలని, పాలనలో పారదర్శకత తీసుకురావడం ద్వారా పేదరికాన్ని నిర్మూలించాలని, సంక్షేమ రాజ్యంగా సమగ్రాభివృద్ధి సాధించాలని జనసేన పార్టీని స్థాపించిన సినీ నటుడు పవన్ కల్యాణ్... ఇప్పుడు తన పంథా మార్చుకున్నారు. కలిసి ఉంటేనే కలదు సుఖం అనే సూత్రం ఆధారంగా జగన్ పాలనకు వ్యతిరేకంగా పోరాటం సాగించడానికి టీడీపీతో చేతులు కలిపారు. పవన్ కల్యాణ్ పాపులారిటీ, చంద్రబాబు రాజకీయ అనుభవం ఒక్కటవ్వడంతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వ్యూహాత్మక మార్పులు గోచరిస్తున్నాయి. ఈ పరిస్థితిలో షర్మిల ప్రవేశం జగన్‌కు వ్యతిరేకంగా వీస్తున్న పవనాల ఉద్ధృతి పెంచేదే!

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
**editor. prajapalana@gmail.com**
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన**
**దినపత్రికలో ప్రచురించబడును**

# మోడీ పాలనలో మహిళల భద్రతకు తూట్లు


దేశానికి గొప్ప బలం మహిళలని తల్లులు, సోదరీమణులు, ఆడపిల్లల అభివృద్ధికి అవసరమైన పథకాలను చేపడతామని..ఇది మోడీ హామీ అని 'స్త్రీ శక్తి మోడీ కథన్' కార్యక్రమంలో పాల్గొనేందుకు ఇటీవల కేరళలోని త్రిసూర్ వెళ్లిన ప్రధాని అన్నారు. ఇంకేముంది మహిళా సాధికారతకు మోడీ ఇచ్చిన హామీ అంటూ మీడియా కథనాలను వండి వార్చి ంది.అయితే ఈ సందర్భాన్ని మీడియా పండుగ చేసుకుంటుండగానే ప్రధాని లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్న వారణాసిలో ముగ్గురు యువకులు అత్యాచారానికి పాల్పడ్డారు. బనారస్ హిందూ యూనివర్శిటీకి చెందిన 20 ఏళ్ల ఐఐటి విద్యార్థినిపై అత్యాచారం చేసి, వివస్త్రను చేసి వీడియో రికార్డ్ చేసిన వ్యక్తులను రెండు నెలల తర్వాత అరెస్టు చేశారు. బిజెపి నేతృత్వంలోని వారణాసి మహానగర్ ఐటీ సెల్ కన్వీనర్ కునాల్ పాండే, కో-కన్వీనర్ ఎస్. పటేల్, ఐటీ టీమ్ సభ్యుడు అభిషేక్ చౌహాన్ (ఆనంద్) లను అరెస్టు చేశారు. ప్రధాని నియోజకవర్గంలోని అధికార పార్టీ ఐటీ సెల్ రేపిస్ట్ సెల్‌గా మారిపోయింది. **పెద్దల వంచన** : నవంబర్ 1వ తేదీ అర్ధరాత్రి 1:30 గంటల సమయంలో, ఆ విద్యార్థిని తన స్నేహితుడితో కలిసి క్యాంపస్‌లో నడుచుకుంటూ వెళుతుండగా బయటి నుంచి మోటార్ బైక్‌పై వచ్చిన ముగ్గురు ఆమెను బలవంతంగా పొదల్లోకి లాక్కెళ్లి చిత్రహింసలు పెట్టారు. దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మరుసటి రోజే విద్యార్థులు పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. వారం రోజుల్లోనే నిందితుడిని బాలిక గుర్తించినప్పటికీ పోలీసులు ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. కాగా, ముగ్గురు నిందితులు మధ్యప్రదేశ్ వెళ్లి అక్కడి అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి తరపున ప్రచారం ప్రారంభించారు. తన సొంత నియోజకవర్గంలోనే దారుణమైన లైంగిక వేధింపులు జరిగినా ప్రధాని ఇప్పటి వరకు స్పందించలేదు. తాను బాధితురాలి పక్షాన ఉన్నట్లు తెలిపేలా మోడీ ఎలాంటి సంకేతమూ ఇవ్వలేదు. చర్యా చేపట్టలేదు. గోడీ మీడియా కూడా ఈ విషయాన్ని లోకానికి తెలియకుండా దాచిపెట్టేందుకు పోటీ పడింది. అయితే, కునాల్ పాండే, ఎస్ పటేల్ విమానాశ్రయంలో ప్రధానికి పూలమాలలతో స్వాగతం పలికిన చిత్రాలు సోషల్ మీడియాలో వచ్చాయి. అంతేగాక కునాల్ పాండే ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్, కేంద్రమంత్రులు స్మృతి ఇరానీ, అనురాగ్ ఠాకూర్, బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డాతో ఉన్న ఫొటోలు కూడా బయటపడ్డాయి. నిందితులకు బిజెపి కేంద్ర, రాష్ట్ర నేతలతో సన్నిహిత సంబంధాలున్నట్లు ఈ చిత్రాలు తెలియజేస్తున్నాయి. ఈ రేపిస్టులు హై-సెక్యూరిటీ ప్రధానమంత్రికి దగ్గరయ్యేంతగా కనెక్ట్ అయ్యారనే వాస్తవాన్ని కూడా ఈ చిత్రాలు తెలియజేస్తున్నాయి. ఏ ప్రతిపక్ష నాయకుడి నియోజకవర్గంలోనైనా ఇలాంటి ఘటన జరిగిందంటే మోడీ, యోగి, స్మృతి ఎంత రగడ చేసేవారో ఊహించవచ్చు. నిందితులు ఏదైనా మైనారిటీ వర్గానికి చెందిన వారైతే, వారి మీద ఉగ్రవాద నిరోధక చట్టం ప్రయోగించబడుతుంది. ఈ కేసుకు సంబంధించి మాత్రం పోలీసు వర్గాలు ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు. మీడియా ఈ సంఘటనను కప్పిపెట్టేందుకు ప్రయత్నిస్తోంది. **'సిగ్గుపడే ఘటన**: మే 2023లో మణిపూర్‌లో ఇద్దరు కుకీ మహిళలను వివస్త్రలను చేసి తుపాకీతో చిత్రహింసలకు గురిచేసినప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మౌనం వహించాయి. ఈ వార్త ప్రపంచమంతటా తెలిసి, భారతదేశ ప్రతిష్ట మంటకలిసినంత పనైంది. అప్పుడు పార్లమెంటు వార్షిక సమావేశాల ప్రారంభానికి ముందు ప్రధానమంత్రి




మాత్రమే అత్యంత సాధారణంగా స్పందించారు. "ఇది 140 కోట్ల మంది ప్రజలు సిగ్గుపడే సంఘటన. దోషులను విడిచిపెట్టేది లేదు" అన్నారు. అల్లర్లు జరిగిన ఎనిమిది నెలల తర్వాత కూడా మణిపూర్‌లో పర్యటించాలని మోడీ అనుకోలేదు. హోంమంత్రి అమిత్ షా ఒక్కసారి మాత్రమే వెళ్లారు. మణిపూర్‌లో వేధింపులకు గురైన మహిళల పట్ల ఉదాసీనత అనేక సందర్భాలలో కొనసాగుతున్నది. **వేటగాళ్ల పక్షమే!**: రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు, బాధితుల నిరసనలు మరో అంకం. ఈ విషయమై ఢిల్లీలో రెజ్లర్లు రెండుసార్లు నిరసన తెలిపినా ప్రభుత్వంలో ఇసుమంత కదలిక కూడా లేదు. యు.పి లోని కైసర్‌గంజ్ ఎంపీ బ్రిజ్ భూషణ్‌పై ఢిల్లీ పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేసినప్పటికీ, ఇప్పటి వరకు అతనిని అరెస్ట్ చేయలేదు. ఒలింపిక్స్‌తోపాటు ప్రపంచ పోటీల్లో భారత్‌కు బంగారు, రజత, కాంస్య పతకాలు అందించిన రెజ్లర్ల ఫిర్యాదులను పట్టించుకోనేలేదు. బ్రిజ్ భూషణ్ లేదా అతని మద్దతుదారులు రెజ్లింగ్ ఫెడరేషన్‌లో ఉండరని అమిత్ షా చేసిన వాగ్దానాన్ని ఉల్లంఘించిన తర్వాత, సాక్షి మాలిక్ రెజ్లింగ్ మ్యాచ్‌ల నుండి వైదొలిగారు. బజరంగ్ పునియా, వినేష్ ఫోగట్ తమ అవార్డులను వెనక్కి ఇచ్చేస్తామన్నా స్పందనే లేదు. అప్పటి వరకు మౌనంగా ఉన్న ప్రధాని మోడీ ఆడపిల్లలను క్రీడా రంగంలో ప్రోత్సహిస్తామంటూ ఇది మోడీ హామీ అంటూ త్రిసూర్‌లో పెద్ద ఉపన్యాసమే ఇచ్చారు. ఉన్నావో బాలికపై అత్యాచారం-హత్య కేసు యు.పి లోనే మరో సంచలనం. 2017లో బిజెపి నేత, ఎమ్మెల్యే కుల్దీప్ సింగ్ సంగర్ 17 ఏళ్ల బాలికను చిత్రహింసలకు గురిచేసి హత్య చేసిన కేసు కూడా ఉంది. రెండేళ్ల తర్వాత రాయబరేలీ కోర్టులో విచారణ నిమిత్తం బాలిక కుటుంబ సభ్యులతో వెళుతుండగా ఐదుగురు వ్యక్తులు ఆమెను అడ్డుకుని నిప్పంటించారు. బాలికకు 90 శాతం కాలిన గాయాలు కాగా, ఆమెను ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ ఆసుపత్రికి తరలించినప్పటికీ రక్షించలేకపోయారు. సంగర్‌పై సాక్ష్యం చెప్పినందుకు ప్రతీకారంగా అమ్మాయి తండ్రిని తప్పుడు కేసులో ఇరికించి జైలుకు పంపారు. జ్యుడిషియల్ కస్టడీలో ఉండగానే మరణించాడు. మరో ఘటనలో బాధితురాలు, ఆమె కుటుంబ సభ్యులు ప్రయాణిస్తున్న ప్రమాదంలో బాలిక గాయపడింది. ఆమె బంధువులు ఇద్దరు మరణించారు. దాంతో బాలిక హత్యకు జరిగిన కుట్ర ఇదని ఆరోపించారు. లక్నోలోని ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ నివాసం ఎదుట బాలిక ఆత్మహత్యాయత్నం చేసిన కొద్దిసేపటికే ఈ ఘటన చోటుచేసుకుంది. చివరికి సంగర్‌కి జీవిత ఖైదు పడింది. కానీ ఆ అమ్మాయి అప్పటికే ఈ లోకాన్ని విడిచిపెట్టింది. **రక్తమోడినా కనికరం లేదు**: 2018 జనవరిలో జమ్మూ కాశ్మీర్‌లోని కథువా ఆలయంలో జరిగిన మరో ఘోర ఉదంతం మోడీ అండ్ కో బాధితుల పక్షాన లేదని నిరూపించింది. ఎనిమిదేళ్ల బాలికను నలుగురు పోలీసులతో సహా ఎనిమిది మంది వ్యక్తులు అపహరించి సామూహిక అత్యాచారం చేసి హత్య చేసిన కేసు ఇది. దేవాలయంలో సామూహిక అత్యాచారం జరిగింది. వారం తర్వాత ఇంటికి కిలోమీటరు దూరంలో బాలిక మృతదేహం లభ్యమైంది. ఈ ఘటనకు సంబంధించి ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ కూడా నిరసన వ్యక్తం చేశారు. ఎనిమిది మంది హిందూ నిందితులను అరెస్ట్ చేయడాన్ని నిరసించేందుకు బిజెపి మంత్రులు సిద్ధమయ్యారు. ఆ సమయంలో జమ్మూ కాశ్మీర్ పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ, బిజెపి అధికారంలో ఉన్నాయి. నిందితులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి మంత్రులు లాల్ సింగ్ చౌధురి (అటవీ శాఖ మంత్రి), చందర్ ప్రకాష్ (పరిశ్రమ) ప్రదర్శన నిర్వహించారు. సామూహిక అత్యాచారానికి గురై రక్తమోడుతున్న బాలిక పక్షాన కాకుండా ఆ పసి శరీరాన్ని ఛిద్రం చేసిన రాక్షసుల పక్షాన బిజెపి నిలబడింది. **రేపిస్టులకు పూలమాలలు**: బిల్కిస్ బానో! తన మూడేళ్ల కూతురును కళ్ల ముందే నరికి చంపేస్తుంటే నిస్సహాయంగా చూస్తుండి పోవాల్సి వచ్చింది. 2002 గుజరాత్ అల్లర్ల సమయంలో సామూహిక అత్యాచారానికి గురైనప్పుడు ఇరవై ఒక్క ఏళ్ల బిల్కిస్ బానో ఐదు నెలల గర్భవతి. క్రిమినల్ ముఠా ఆమె కుటుంబంలోని 14 మందిని చంపేసింది. అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్ర దామోదర్ దాస్ మోడీ. ఈరోజు ఆయన ఢిల్లీ పాలనలో చక్రం తిప్పుతుండగా.. బిల్కిస్ బానోపై అత్యాచారం చేసిన నేరంలో జైలుకెళ్లిన 14 మందిని విడుదల చేశారు. 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఆజాదీకీ అమృత్ మహోత్సవ్‌గా జరుపుకుంటున్న సందర్భంగా 14 మంది రేపిస్టులను జైలులో వారి సత్ప్రవర్తనను పేర్కొంటూ విడుదల చేశారు. నిర్దోషులుగా విడుదల చేసేందుకు కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలను ఉల్లంఘించి నిందితులను విడుదల చేశారని 'ది హిందూ' పత్రిక కూడా రాసింది. నింది తులు హేయమైన నేరానికి పాల్పడ్డారని, వారు దయకు అర్హులు కాదని సిబిఐ చెప్పినా గుజరాతీ అమిత్ షా నేతృత్వంలోని కేంద్ర హోంశాఖ వినలేదు. జైలు నుంచి బయటకు రాగానే బిజెపి సహా సంఘ పరివార్ కార్యకర్తలు పూల మాలలతో స్వాగతం పలికేందుకు సిద్ధమయ్యారు. దహూద్‌కు చెందిన బిజెపి ఎంపీ జస్వంత్ సింగ్ బాబోర్, అతని సోదరుడు, ఎమ్మెల్యే శైలేష్ బాబోర్ ఈ రేపిస్టులలో కలిసి ప్రభుత్వ వేదికను పంచుకున్నారు. బిజెపి ఎవరి పక్షాన ఉందో పదే పదే రుజువవుతూనే వుంది. జర్నలిస్టుతో సహా ఇద్దరిని చంపి, ఇద్దరు మహిళలపై అత్యాచారం చేసి జైలు పాలైన గుర్మీత్ రామ్ రహీమ్‌కు మోడీ నేతృత్వంలోని బిజెపి వత్తాసు పలుకుతోంది. నవంబర్ ఐదు రాష్ట్రాల ఎన్నికలలో రామ్ రహీమ్ చేసిన సేవలకు బిజెపి 21 రోజుల పెరోల్‌ను మంజూరు చేసింది. ఎన్నికలలో డేరా సచ్చా సౌదా, దాని సభ్యుల మద్దతును పొందడానికే ఇదంతా. రాజస్థాన్‌లోని గంగానగర్ జిల్లాలో వారి ప్రభావాన్ని ఉపయోగించుకునేందుకే ఈ పెరోల్. నవంబర్ నుంచి రామ్ రహీమ్‌కు అరడజను సార్లు పెరోల్ మంజూరైంది. భీమా కోరేగావ్ కేసులో స్టాన్ స్వామికి బెయిల్ రాలేదు గానీ హంతకులు, రేపిస్టులు మాత్రం విముక్తి పొందగలిగారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న మహిళా వ్యతిరేక ధోరణి వల్లే భారతదేశం మహిళల భద్రత విషయంలో బాగా వెనుకబడి ఉంది. భారతదేశం మహిళలకు అత్యంత ప్రమాదకరమైన దేశమని థామ్సన్ రాయిటర్స్ ఫౌండేషన్ (2018) పేర్కొంది. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి మరింత దిగజారింది. దీనికి ప్రధాన కారణం ఆర్ఎస్ఎస్ ముందున్న మనుస్మృతి. సమానత్వాన్ని నొక్కి చెప్పే భారత రాజ్యాంగానికి బదులుగా, "మహిళలు స్వేచ్ఛకు అర్హులు కాదు" అని ప్రకటించే మనుస్మృతిని తీసుకొచ్చేందుకు ఆర్ఎస్ఎస్, బిజెపి ప్రయత్నిస్తున్నాయి. మహిళలకు సభ్యత్వం లేని సంస్థ ఆర్ఎస్ఎస్. ఈ సంస్థ మహిళలకు ఎలాంటి స్వేచ్ఛను ఇవ్వదు. ఆర్ఎస్ఎస్ దృష్టిలో మహిళలు పిల్లలను కనే యంత్రాలు మాత్రమే. ఇంక వారికి రక్షణ ఎక్కడ!

# ఏం కొంటాం.. ఏమి తింటాం!

కొత్త బియ్యం రెక్కలు వచ్చి ఎగిరే
కందిపప్పు కనకంలా కనబడే
పప్పులు నిప్పులాగా తోస్తున్నాయి
పేదవారి బతుకులు రోట్లో రోకలి పోటులా ఉంది.
అల్లము నుంచి బెల్లం వరకు పరుగులే
కొండెక్కి కూర్చున్న కూరగాయలు
ఉప్పు పప్పు నూనెలు మండుతుంటే
అరకడుపులతో జీవితాలు సాగుతున్నాయి.
ఉల్లిగడ్డ తెల్లగడ్డ మార్కెట్లో మాయాజాలంతో
కూరగాయ సంచిలో బరువు తగ్గిపోయే
ఉత్పత్తి కొరతల్లో దళారుల దౌర్జన్యంతో
బడుగు జీవి బతుకుల్లో నిరాశ కమ్ముకొనే.
కూరగాయ దొరక్క ఊరగాయతో తింటూ
నోటి రుచికి తాళం వేసి బిగించారు
ధరల రాకెట్‌ను అందుకొనలేక పోతూ
నవ్వుల మొహాల్లో దు:ఖపు ఛాయలు కనిపించే.
ప్రకృతి అతివృష్టి అనావృష్టి చేస్తుంటే
అరకొర పంటలు పండుతుంటే




ప్రభుత్వాల కార్పొరేట్ విధానాలు ధరలు
సృష్టిస్తుంటే
సామాన్యుడి జేబులు చిల్లులు పడుతుండె.
సగట జీవి సంసారపు చదరంగంలో
పెరుగుతున్న ఇంటి బడ్జెట్ పద్దుల చిట్టాలు
ఆదాయ వ్యయాల వ్యత్యాసాల బ్రతుకుల్లో
మధ్యతరగతి కుటుంబంలో వైకుంఠపాళి ఆటలే.

## రాష్ట్ర గౌడ సంఘముల పెద్దల ఆత్మీయ సమ్మేళనం

### గౌడ జనాభా జగన్మోహన్ రెడ్డి కి కనబడటంలేదా?: గౌడ సంగనాయకులు



ప్రజాపాలన ప్రతినిధి కొవ్వూరు: తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు జిల్లా గౌడ సంగం అధ్యక్షులు తాతా కృష్ణారావు ఆధ్వర్యంలో పాపి కొండల యాత్ర ఏర్పాటు చేశారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ సంగ అధ్యక్షులు చాలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వానికి రాష్ట్రంలో గౌడ జనాభా తక్కువ ఉందని,వేరే కులాలు వారు అధిక సంఖ్యలోఉన్నారు అనేవిధంగా ప్రభుత్వానికి తప్పుడు సమాచారం అందించారు అని,రాష్ట్రంలో గౌడ జనాభా సుమారుఇరవై లక్షల మంది పైగా ఉన్నారని చెప్పడానికి ఎటువంటి సయోక్తి లేదని , ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిసి గౌడ కులాన్ని ఆదరించి గుర్తించాలని ఆయన అన్నారు,జిల్లా పరిషత్ మెంబెర్ రాజలపాటి కల్యాణి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న గౌడ కులస్తులకు నాదొక విన్నపం మనమందరం కలసి మెలసి ఒక తాటిపై ఉండి వచ్చే ఎన్నికల్లో మన బలం ఏమిటో నిరూపించుకోవాలి అని ,కులం వేరు రాజకీయ పార్టీలు వేరు అని ఆమె అన్నారు,ఈసందర్భంగా తాతా కృష్ణారావు మాట్లాడుతూ త్వరలో రాష్ట్ర ,జిల్లా, మండల,గ్రామ కమిటీలు ఉత్సాహవంతులతో వేస్తామని కులాభిమానం ఉన్నవారు ముందుకు వస్తే బావుంటుంది అని అన్నారు,రాష్ట్ర గౌడ సంగ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టా వీరబాబు గౌడ్ మాట్లాడుతూ కులగణన జరుగుతున్న నేపథ్యంలో ఎవరు వచ్చి కులం గురించి అడిగినా గౌడ్ కులమని మాత్రమే చెప్పి మన యెక్క సంఖ్యాబలం రాష్ట్రప్రభుత్వం నకు తెలిచేయాలి అన్నారు.వివిధ ప్రాంతాలనుండి గౌడ సంగ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోడి కత్తులు తయారు చేస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



గోకవరం ప్రజా పాలన జనవరి 11: తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ శ్రీ జగదీష్ ఆదేశాల మేరకు ,నార్త్ జోన్ ఇన్ ఛార్జ్ డిఎస్పి శ్రీ కిషోర్ కుమార్ పర్యవేక్షణలో గోకవరం ఎస్సై శివ నాగబాబు స్పెషల్ బ్రాంచ్" సిబ్బంది తో కోడిపందేల నిమిత్తము కోడి కత్తులు తయారీ జరుగుతుందని వారికి రాబడిన పక్కా సమాచారంతో గోకవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని గోకవరం మండలం రవీంద్ర కాలనీ , బి యస్ ఆర్ కాలేజీ వెనుక ఈ క్రింది తెలపబడిన నిందితులు కోడి కత్తులు తయారు చేస్తుండగా వారిని అరెస్టు చేసి వారి వద్ద నుండి "223" కోడి కత్తులను వారి వద్ద నుండి స్వాధీనం చేసుకోవడమైనది. సదరు ప్రదేశం నుండి కోడి కత్తులు తయారుచేసే మరొక ఇద్దరు వ్యక్తులు పారిపోయినారు. 1. ఆగర్తి సతీష్, సంక వెంకటరమణ లను అరెస్టు చేయగా అగర్త వీరబ్రహ్మం అగర్త రామారావు అనే ఇద్దరు వ్యక్తులు పరారు లో ఉన్నారని గోకవరం ఎస్సై శివ నాగబాబు తెలిపారు.

## దేవీపట్నం పునరావాసం నిర్వాసితులు 30 రోజుల నుంచి నిరావర్ధిక రిలే నిరాహార దీక్ష



గోకవరం ప్రజా పాలన జనవరి 11: మండలం గంగాలమ్మ గుడి సమీపము వద్ద దేవీపట్నం పోలవరం నిర్వాసితులు 30 రోజుల నుంచి రిలే నిరాహార దీక్ష చేపట్టిన అధికారులు కానీ, ప్రజా ప్రతినిధులు కానీ పట్టించుకోకపోవడంతో నిర్వాసితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా నిర్వాసితులు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు కారణంగా అధికారులు గ్రామాల్ని ఖాళీ చేయించి మూడు సంవత్సరాలు అయినప్పటికీ ఇప్పటికింకా గృహ నిర్మాణాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన చెందుతున్నారు.ఇప్పుడున్న పరిస్థితుల్లో చేసుకోవడానికి పనులు లేక ఇంటి అద్దులు కట్టుకోవడానికి డబ్బులు లేక చాలా ఇబ్బందికరంగా ఉందని రోధిస్తున్నారు.ఇప్పటివరకు అధికారులు అదిగో పులి ఇదిగో మేక అంటూ కాలయాపన చేస్తున్నారు తప్ప మాకు న్యాయం చేసే పరిష్కారం చూపడం లేదని ఆరోపిస్తున్నారు.ఈ కార్యక్రమంలో పలువురు పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలతో సంతోషంలో ప్రజలు : ఐఏఎస్ రామచంద్రుడు



ప్రజాపాలన ప్రతినిధి, గుడ్లవల్లేరు : విక్సిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రోగ్రాం లో భాగంగా గుడ్లవల్లేరు మండలం, కౌతవరం జిల్లా పరిషత్ హై స్కూల్ కాంపౌండ్ లో జరిగిన బహిరంగ సభకు ముఖ్య అతిథిగా జిల్లా ప్రభారి అధికారి ఎంరామచంద్రుడు పాల్గొన్నారు. జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వర నాయక్ అధ్యక్షత న సభను ఎంపిడివో దారపు శ్రీనివాస్, ఎంఆర్ఓ అబ్దుల్ రెహమాన్ మస్తాన్ లు పర్యవేక్షించగా, వ్యవసాయ శాఖ స్టాల్, ఉజ్వల యోజన స్టాల్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ (ఐ.సి.డి.యస్), ఆధార్ సేవా కేంద్రం, వైద్య ఆరోగ్య శాఖ వారి స్టాల్ ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమములో శ్రీ రామ చంద్రుడు గారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలు అందరు వినియోగించుకోవాలని ప్రజలు మరింత సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నామని తెలియచేసారు.ఈ కార్యక్రమము లో చిరంజీవి' చెరుకు ద్విగీషా నృత్య ప్రదర్శన అందరిని ఆకట్టుకున్నది.ఈ కార్యక్రమము లో మండల విస్తరణాధికారి వి.దిలీప్ కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సి హెచ్ ఉ మామహేశ్వరరావు, గ్రామ సచివాలయ, పంచాయతీ సిబ్బంది, మరియు గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొని కార్యకరమమును విజయవంతం చేసినారు.

## దళిత సీఎం సాధనే ప్రధాన ఎజెండా: దళిత బహుజన పార్టీ




విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : రానున్న అసెంబ్లీ లోక్ సభ ఎన్నికల్లో దళిత సీఎం సాధనే ప్రధాన ఎజెండా తో ఆంధ్రప్రదేశ్ తో పాటు ఒడిస్సా రాష్ట్రం లోనూ దళిత బహుజన పార్టీ డిబిపి తరుపున అభ్యర్థులను పోటీ చేస్తున్నామని డిబిపి జాతీయ అధ్యక్షులు సుప్రీం కోర్ట్ న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ ప్రకటించారు. విజయవాడ 11 జనవరి గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశం లో రాష్ట్రం లో రెండు శాతం జనాభా లేని రెండు కులాల పార్టీ ల నాయకత్వం లో దళిత బహుజన జాతులకు సామాజికం గా రాజకీయం గా అన్యాయం జరిగిందని కేంద్రం లోని ఆర్ ఎస్ ఎస్ బీజేపీ మోడీ పాలన లోను నిమ్న జాతులకు రక్షణ లేదని రాజ్యాంగపు జీవన సామాజిక హక్కులు రద్దు అవుతున్నాయని ఈ పార్టీ లు వచ్చే ఎన్నికల్లో గెలిస్తే 90 శాతం జనాభా ఉన్న దళిత బహుజన జాతులకు బానిసలుగా మారే ప్రమాదం ఉన్నదని బౌషత్ సూన్యమని కృష్ణ స్వరూప్ ఆందోళన వ్యక్తం చేసారు.పార్టీ అభ్యర్థుల అసెంబ్లీ ఎంపీ నియోజకవర్గాల తుది జాబితా ను ఫిబ్రవరి 5 వ తేదిన ప్రకటిస్తామని తెలిపారు.ఈ ఈ ప్రెస్ మీట్ కార్యక్రమం లో దళిత బహుజన పార్టీ డిబిపి ఏపీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ ఉప్పాడ. రామచంద్రారెడ్డి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు షేక్ జిలాని గుమ్మడి మహాలక్ష్మి రాష్ట్ర ఉ పాధ్యక్షులు జక్కుల నెలబాలుడు పార్టీ ఎన్టీఆర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు జె. విజయ యూత్ కన్వీనర్ జెక్కుల. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# భస్మాసుర జగన్ పాలనకు స్వస్తి పలకాలి

### తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి
### తెలుగుదేశం-జనసేన ప్రభుత్వంలో రాష్ట్రానికి స్వర్ణయుగం
### పేదరికం లేని సమాజమే లక్ష్యంగా పథకాలు
### బాబు ష్యూరిటీ-భవిష్యత్తు కు గ్యారంటీతో భరోసా
### 'రా కదలిరా" బహిరంగ సభ లతో ప్రజల్లో చైతన్యం



పర్చూరు, జనవరి 11, ప్రజాపాలన : రానున్న ఎన్నికల్లో భస్మాసుర జగన్ పాలనకు స్వస్తి పలికేందుకు, ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని, తెలుగుదేశం - జనసేన ప్రభుత్వంలో రాష్ట్రానికి స్వర్ణయగం రానుందని, తెలుగుదేశంపార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ, జగన్ పాలనపై ప్రజలతో పాటు, సొంత పార్టీ ఎమ్మెల్యేలు సైతం ధిక్కారస్వరం వినిపిస్తున్నారన్నారు.జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రానికి చేసిన మేలు ఏమీ లేదని, విధ్వంసం, అరాచకం, దౌర్జన్యం, దోపిడి మాత్రమే అన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం- జనసేన కూటమి సునామీ సృష్టిస్తుందన్నారు.ఆ సునామీలో వైసీపీ గల్లంతవుతుందన్నారు. మూడు నెలల్లో టీడీపీ-జనసేన ప్రభుత్వం ఏర్పాటు ఖాయమన్నారు.జగన్ అహంకారం, అరాచకం, దౌర్జన్యమే ఆయన అంతానికి దారి తీసే పరిస్థితి నెలకొం దన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం-జనసేన కూటమి, అఖండ విజయం సాధిస్తుందన్నారు. ఉమ్మడి ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో అన్ని సీట్లు గెలవబోతున్నామన్నారు. వైసీపీని చిత్తుగా ఓడించి, బంగాళాఖాతంలో కలిపేందుకు, ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. వైసిపి ఐదేళ్ల పాలనలో, ప్రజల జీవన ప్రమాణాలలో ఎలాంటి మార్పు లేకపోగా, ఆర్థికంగా చితికిపోయారన్నారు. దేశంలో అత్యధికంగా పెట్రోల్ ధరలు ఏపీలోనే ఉన్నాయని, దీనికి తోడు నిత్యావసరవస్తువుల ధరలన్నీ పెంచారన్నారు. మద్యం ధరలన్నీ పెంచి, కల్తీ మద్యంతో ఆడబిడ్డల తాళిబొట్లతో ఆడుకునే పరిస్థితికి కారణం, జగన్మోహన్ రెడ్డి అని అన్నారు.ఎన్టీఆర్ కలలు కన్న పేదరికంలేని సమాజమే లక్ష్యంగా, చంద్రబాబు పలు పథకాలకు రూపకల్పన చేశారన్నారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీతో, ప్రజల జీవితాలకు ఒక భరోసా వస్తుందన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే ఈ ఆరు పథకాల ప్రధాన ఉద్దేశ్యమన్నారు. రైతులకు మేలు చేసేలా తెలుగుదేశం పార్టీ, ప్రత్యేక ప్రణాళిక రచించిందన్నారు. సంక్షేమ రాజ్య స్థాపనకు చంద్రన్న అడుగులు వేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరు, ప్రతి కార్యకర్త ఇంటింటికీ వెళ్లి, ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. తెలుగు దేశంపార్టీకి వెన్నెముకగా ఉన్న, వెనుకబడిన వర్గాల కోసం, జయహో బీసీ కార్యక్రమాన్ని తీసుకువచ్చామన్నారు. రా కదలిరా కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని, ఆ సభలతో వైసిపిలో వణుకు మొదలైందన్నారు. ప్రజలు లక్షలాదిగా కదలి రావడం, రాష్ట్ర భవిష్యత్తు తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందన్న, ప్రజల విశ్వాసానికి ప్రతీక అన్నారు. చంద్రబాబు పట్ల ప్రజలకున్న నమ్మకం, ఒక భరోసా విజన్ కు ప్రజలే సాక్ష్యం అన్నారు. రాష్ట్రాన్ని, తెలుగు జాతిని ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థాయికి తీసుకెళ్లే లక్ష్యం, చంద్రబాబు విజన్, ప్రణాళికతో సాధ్యమవుతుందన్నారు. వైసీపీ పాలన లో రాష్ట్రం ధ్వంసమైందన్నారు. ఇసుక, గ్రానైట్, మైనింగ్ ల పేరుతో, వైసీపీ నేతలు లక్షల కోట్లరూపాయలను దోపిడీ చేశారన్నారు.అన్ని వ్యవస్థలు కుప్ప కూలాయన్నారు. రానున్న తెలుగుదేశం పాలనలో, అన్ని పరిశ్రమలకు మంచి రోజులు రానున్నాయన్నారు. భారీ పెట్టుబడులు రాష్ట్రానికి వస్తాయని, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే బాధ్యత, తెలుగుదేశం ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.























**కావలెను**

స్నేహ గ్రూప్ విజయవాడ, గుంటూరు, వైజాగ్ హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315

# తూర్పులో మార్పు... తప్పదా..?

కాకినాడ, జనవరి 11,: వైనాట్ 175 అనే నినాదంతో వ్యూహాత్మకంగా ఎమ్మెల్యే అభ్యర్థులను ఎంపిక చేస్తోన్న వైఎస్ఆర్‌సీపీ ఇప్పటికే రెండు దశల్లో నియోజకవర్గ ఇంచార్జ్‌ల జాబితాను విడుదల చేసింది. ఈ రోజు మూడో జాబితా విడుదల విడుదల చేసే అవకాశాలున్నాయి. దీంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ముఖ్యంగా సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో టెన్షన్ మొదలైంది. ఆశావాహులు మాత్రం వేయి కళ్లతో ఎదురు చూస్తోన్న పరిస్థితి కనిపిస్తోంది..నాలుగు అయిదు దఫాలు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అనుభవం కలిగిన సీనియర్ సిట్టింగ్‌లకు సైతం ఈసారి చెమటలు పట్టిస్తోంది వైసీపీ అధిష్ఠానం.. రవాణ శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అమలాపురం నియోజకవర్గం నుంచి సీనియర్ మంత్రిగా ఉన్నారు. ఈసారి విశ్వరూప్‌కు టిక్కెట్టు ఇచ్చే విషయంలోనూ ఆచితూచి అడు గేస్తోంది వైసీపీ. మూడో జాబితాలో అయినా ఖరారు అవుతుందని ఎదురు చూస్తున్న పరిస్థితి ఉంది. కాకినాడ రూరల్ నుంచి మాజీ మంత్రి కురసాల కన్నబాబును ఈసారి కాకినాడ ఎంపీగా పంపిస్తారా.. లేక కాకినాడ రూరల్ కేటాయిస్తారా అన్నది ఈరోజు తేలే అవకాశం ఉంది. తుని నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తోన్న దాడిశెట్టి రాజాకే ఈసారి అవకాశం దక్కుతుందని తెలుస్తోంది. రాజోలు నుంచి రాపాక వరప్రసాద్‌కు




ఇస్తారా లేక అమలాపురం ఎంపీ చింతా అనురాధను పంపిస్తారా అనేది చర్చలు జరుగుతున్నాయి. వీళ్లిద్దరి మధ్యలోకి మాజీ ఎంపీ పండుల రవీంద్రబాబు కూడా రావడంతో పోటీ ఆసక్తిగా మారి ంది. ముగ్గురిలో ఎవరికి అవకాశం కల్పిస్తారా అన్నది తేలాల్సి ఉంది కొవ్వూరు నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న హోం మంత్రి తానేటి వనితకే ఈసారి అవకాశం దక్కుతుందని తెలుస్తోంది. గడప గడపకు మనప్రభుత్వ కార్యక్రమం సమర్ధవంతంగా నిర్వహించడం, నియోజకవర్గంలో ఆమె గ్రాఫ్ బాగానే ఉండడంతో ఈసారి వనితకే టిక్కెట్టు దక్కే అవకాశాలున్నాయని తెలుస్తోంది. మండపేటలో వైసీపీకు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులకే పగ్గాలు ఇస్తారన్న చర్చ జరుగుతోంది. ఇక్కడ ప్రత్యామ్నాయం లేని పరిస్థితి కనిపిస్తోంది. జగ్గిరెడ్డిని కొనసాగించే ఆలోచనలోఉన్నట్లు తెలుస్తోంది. ముమ్మిడివరంలో మార్పు అనివార్యమని పొన్నాడ సతీష్‌ను ఒప్పించి ఇంకొకరికి బాధ్యతలు అప్పగిస్తారన్న చర్చ జరుగుతోంది. కాకినాడ జిల్లాలో కాకినాడ సిటీకు సంబంధించి సిట్టింగ్ ఎమ్మెల్యే ద్వారంపూడికే మళ్లీ బాధ్యతలు అప్పగించబోతున్నట్టు తెలుస్తోంది. కాకినాడ రూరల్, పెద్దాపురం, తుని నియోజకవర్గాలు ఇంచార్జ్‌లను ప్రకటించాల్సి ఉండగా పెద్దాపురం మార్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 21 అసెంబ్లీ నియోజకవర్గాలుండగా వీటిలో ఏడు స్థానాల్లో మాత్రమే నియోజకవర్గ ఇంచార్జ్‌లను నియమించారు. అదికూడా రెండో జాబితాలోనే ఈ లిస్ట్ విడుదల కాగా మూడో జాబితా కోసం ఆశావహులు ఎదురు చూస్తున్నారు. రాజమండ్రి సిటీ నుంచి మార్గాని భరత్, రూరల్ చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, రామచంద్రపురం పిల్లి సూర్యప్రకాశరావు, పిఠాపురం వంగా గీత, పి.గన్నవరం విప్పర్తి వేణుగోపాల్, జగ్గంపేట తోట నరసింహం, ప్రత్తిపాడు వరుపుల సుబ్బారావు ను నియమించారు. మిగిలిన నియోజకవర్గాల్లో ఎవ్వరిని సిట్టింగ్‌లను కొనసాగిస్తారు.. లేదా మరో నియోజకవర్గానికి పంపిస్తారా.. లేక ఉద్వాసన పలుకుతారా అన్నది నేడు విడుదల కానున్న జాబితాలో క్లారిటీ వచ్చే అవకాశాలున్నాయని తెలుస్తోంది..

# ఏపీ రాజకీయాల్లోకి అసద్...



విజయవాడ, జనవరి 11,: ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఎక్కడ ఎన్నికలు జరిగినా పతంగి పార్టీని పోటీలో నిలిపేందుకు సిద్ధపడుతుంటారు. దేశంలో ఏ రాష్ట్రంలో ఎన్నిక జరిగినా ఎంఐఎం పార్టీ అభ్యర్థులను బరిలోకి దించుతుంటారు. కానీ ఒక్క ఆంధ్రప్రదేశ్ కు మాత్రం మినహాయింపు ఇస్తున్నారు. దీనికి కారణాలపై పెద్దయెత్తున రాజకీయ చర్చ జరుగుతుంది. ఎంఐఎం ఫక్తు సామాజికవర్గాన్ని నమ్ముకుని పెట్టిన పార్టీ. తెలంగాణలోనూ ఏడు స్థానాల్లో గ్యారంటీ గెలుపు. హైదరాబాద్ పార్లమెంటు స్థానం కూడా ఎప్పుడూ దాని సొంతమే. తెలంగాణలో ఉన్న ఆ పార్టీని క్రమంగా దేశ వ్యాప్తంగా విస్తరించేందుకు అసదుద్దీన్ ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. బీహార్ లో కొన్ని స్థానాల్లో గెలిచి పతంగి పార్టీ అక్కడి కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకుకు సమర్ధవంతంగా గండికొట్టకలిగింది. ఉత్తర్‌ప్రదేశ్ లో పోటీ చేసినా ఫలితం లేదు. గుజరాత్ లోనూ పెద్దగా కలసి రాలేదు. ఇక మహారాష?ట్రలో మాత్రం కొన్ని స్థానాల్లో గెలిచి అసెంబ్లీలో కాలుమోపింది. పొరుగున ఉన్న కర్ణాటక, తమిళనాడు ఎన్నికల్లోనూ పోటీ చేసింది. వీలయితే తమతో కలసి వచ్చే పార్టీలను కలుపుకుని పోతూ బరిలోకి దింపుతూ కొన్ని పార్టీలకు ఇబ్బందికరంగా మారింది. ప్రధానంగా ముస్లిం సామాజికవర్గం ఓట్లు ఎక్కువగా ఉన్న స్థానాల్లో పోటీ చేస్తూ ఆ యా రాష్ట్రాల్లో నిలదొక్కుకునేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉంది. వైసీపీలో చేరుతున్నా ఏపీలో మాత్రం... అయితే ఒక్క ఆంధ్రప్రదేశ్ లో మాత్రం ఎంఐఎం కాలుమోపలేకపోతుంది. అక్కడ ముస్లిం ఓటర్లు ప్రభావితం చేసే నియోజకవర్గాలు కొన్ని ఉన్నాయి. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం, గుంటూరు తూర్పు నియోజకవర్గం, కదిరి, కర్నూలు పట్టణం వంటి స్థానాల్లో పోటీ చేసే అవకాశముంది. అయితే ఈసారి ఎన్నికల్లో ఎంఐఎం పోటీ చేస్తుందా? లేదా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏపీలో మైనారిటీలు ఎక్కువగా వైసీపీ పక్షాన నిలుస్తున్నారు 2014, 2019 ఎన్నికల్లో అదే జరిగింది. జగన్ పార్టీ అభ్యర్థులు ముస్లిం ప్రభావితం చూపే నియోజవర్గాలలో గెలుపొందారంటే అందుకు అదే ఉదాహరణ. టీడీపీ బీజేపీతో నేరుగా పొత్తు పెట్టుకోవడంతో ఆ ఓటు బ్యాంకులో ఎక్కువ స్థానం జగన్ కైవసం చేసుకున్నారు. కానీ గత ఐదేళ్ల నుంచి ఏపీలో ఉన్న ప్రాంతీయ పార్టీలన్నీ బీజేపీకి దన్నుగానే నిలుస్తున్నాయి. పార్లమెంటు సమావేశాల్లో పెట్టే బిల్లులకు మద్దతిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అసదుద్దీన్ ఒవైసీ ఈసారి ఏపీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులను బరిలోకి దింపుతారా? లేదా? అన్నది ఆసక్తికరంగా మారింది. ఒవైసీ? ఏపీలో పర్యటించేది కూడా తక్కువగానే ఉంటుంది. పైగా వైఎస్ జగన్ తో అసదుద్దీన్ ఒవైసీ మంచి మిత్రుడిగా ఉంటున్నారు. ఈ సమయంలో ఎంఐఎం అధినేత పోటీ చేసి వైసీపీ అనుకూల ఓట్లు చీల్చనున్నారా? లేక మౌనంగా ఉంటారా? అన్నది చర్చనీయాంశంగా మారింది. మొత్తం మీద పతంగి పార్టీ ఏపీ ఎన్నికల్లో పాల్గొంటుందా? లేదా? అన్న దానిపై అసదుద్దీన్ మాత్రమే స్పష్టం చేయాల్సి ఉంది.

# ఫ్రీ బస్సుతో ఆర్టీసీకి వరం..

తిరుపతి, జనవరి 11,: ఏపీలో బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పై సస్పెన్స్ కొనసాగుతోంది.దీనిపై పెద్ద ఎత్తున అధికారులు కసరత్తు చేస్తున్నారు. అయితే మారిన పరిణామాలు నేపథ్యంలో ప్రభుత్వం పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ పథకం తెలంగాణలో అమలవుతోంది. అయితే ఈ పథకంతో ఏపీఎస్ఆర్టీసీకి అనూహ్యంగా ఆదాయం పెరగడం విశేషం. అంది వచ్చిన ఈ అవకాశాన్ని ఏపీఎస్ఆర్టీసీ సద్వినియోగం చేసుకుంటోంది. ప్రస్తుతానికి ఈ ఉచిత ప్రయాణం పథకాన్ని ఏపీ ప్రభుత్వం పక్కన పడేసినట్లు తెలుస్తోంది.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రారంభించింది. గత నెల రోజులుగా ఈ పథకం అమలవుతోంది. మహిళల నుంచి భారీ ఎత్తున ఆదరణ లభిస్తోంది. దీంతో తెలుగుదేశం పార్టీ ఉచిత ప్రయాణం హామీ ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. చంద్రబాబు సైతం తమ మేనిఫెస్టోలో ఈ పథకాన్ని పెట్టనున్నట్లు ప్రకటించారు. అయితే అంతకంటే ముందే అమలు చేయాలని జగన్ భావిస్తున్నారు. అధికారుల సైతం వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. పథకం అమలు చేస్తే ఏపీఎస్ఆర్టీసీ పై పడే భారం, ఇతరత్రా అంశాలను పరిశీలిస్తున్నారు. లోతుగా అధ్యయనం చేసి పథకానికి ఒక రూపురేఖలు తేవాలని చూస్తున్నారు.సరిగ్గా ఇటువంటి సమయంలో సంక్రాంతి ముంచుకొస్తోంది. సాధారణంగా హైదరాబాదులో నివాసముండే ఏపీ ప్రజలు సంక్రాంతికి సొంత గ్రామాలకు రావడం ఆనవాయితీగా వస్తోంది. బస్సులు, రైళ్లు రద్దీగా ఉంటాయి ఈ సమయంలో. ఏపీవ్యాప్తంగా 6795 బస్సులను సంక్రాంతి స్పెషల్ గా నడుపుతున్నారు. ఇందులో ఒక్క హైదరాబాదుకి 1600 సర్వీసులను ఏర్పాటు చేశారు. ఇదే స్థాయిలో తెలంగాణ ఆర్టీసీ సైతం ఏపీకి ప్రత్యేక సర్వీసులు నడుపుతోంది. అయితే అనూహ్యంగా ఏపీ బస్సులకు ముందస్తు రిజర్వేషన్లు పూర్తయ్యాయి.అయితే తెలంగాణ ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం కావడంతో రద్దీ పెరిగింది. అందుకు అనుగుణంగా బస్సులను ఏర్పాటు చేయాల్సి వస్తోంది. దీంతో ఏపీ సంక్రాంతి స్పెషల్ బస్సులు తగ్గాయి. ఈ విషయాన్ని గమనించిన ఏపీఎస్ఆర్టీసీ అధికారులు అదనంగా 1400 బస్సులను ఏర్పాటు చేయడం విశేషం. ఏపీలోని 13 జిల్లాల్లో తిరిగే సూపర్ లగ్జరీ, డీలక్స్ బస్సులను సైతం హైదరాబాద్ వరకు ఏర్పాటు చేశారు. ఈ లెక్కన 3000 బస్సులను నడుపుతున్నారు. దీంతో ఏపీఎస్ఆర్టీసీకి ఆదాయం పెరగడంతో పాటు ఏపీకి వచ్చే వారికి ప్రయాణం సుగమంగా మారింది. ఒక్కమాటలో చెప్పాలంటే తెలంగాణలో మహాలక్ష్మి పథకం.. సంక్రాంతి వేళ ఏపీఎస్ఆర్టీసీకి వరంగా మారింది. దీంతో ఏపీ ప్రభుత్వం ఉచిత ప్రయాణ నిర్ణయాన్ని వాయిదా వేసింది.

# అడకత్తెరలో పోక చెక్కలా ... స్పీకర్ పరిస్థితి




శ్రీకాకుళం, జనవరి 11,: ఏపీలో అసెంబ్లీ ఎన్నికలకు పట్టుమని మూడు నెలల వ్యవధి కూడా లేదు. సంక్రాంతి తరువాత ఏ క్షణం అయినా ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. మార్చిలో నోటిఫికేషన్, ఏప్రిల్ లో ఎన్నికలు నిర్వహించేందుకు ఎలక్షన్ కమిషన్ అన్ని ఏర్పాట్లు చేసుకుంటుంది. అటు రాజకీయ పార్టీలు సైతం తమ అభ్యర్థుల ఎంపిక, పొత్తులు, సీట్ల సర్దుబాటు వంటి వాటిపై ఫోకస్ పెట్టాయి. సరిగ్గా ఇటువంటి సమయంలోనే ఎమ్మెల్యేలపై అనర్హత వేటు అంశం తెరపైకి రావడం విశేషం. దీని వెనుక రాజ్యసభ ఎన్నికలు ఉన్నాయనడం వాస్తవం. అనర్హత వేటు ద్వారా టిడిపి సంఖ్యా బలాన్ని తగ్గించాలని వైసిపి భావిస్తోంది. అదే సమయంలో తమ పార్టీ నుంచి వైసీపీలోకి ఫిరాయించిన ఆ నలుగురు పరిస్థితి ఏంటని టిడిపి ప్రశ్నిస్తోంది. వారిపై వేటు వేస్తే.. వీరి పైన కూడా వేయాలని చంద్రబాబు డిమాండ్ చేస్తున్నారు.సాధారణంగా ఫిరాయింపులకు సంబంధించి అనర్హత వేటు వేయాలంటే కొన్ని రకాల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. స్పీకర్ ఆ ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చి వారి సమాధానం తీసుకోవాలి. వారు సమయం అడిగితే ఇవ్వాల్సి ఉంటుంది. వారి సమాధానం అనుసరించి అనర్హత వేటు వేయాల్సి ఉంటుంది. కానీ వైసీపీ ఈ ప్రక్రియను వీలైనంత త్వరగా నిర్వహించాలని స్పీకర్ పై ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. మార్చిలో జరగనున్న రాజ్యసభ ఎన్నికల సమయం నాటికి ఆ నలుగురిపై అనర్హత వేటు పడాలన్నదే వైసిపి వ్యూహం. దానికి చంద్రబాబు ప్రతి వ్యూహం రూపొందిస్తున్నారు. తమ పార్టీ నుంచి వెళ్లిన నలుగురిపై కూడా అనర్హత వేటు వేయాలని స్పీకర్ కు కోరనున్నారు. లేఖ ఇవ్వాలని నిర్ణయించారు.శాసనసభలో వైసీపీకి 151 మంది, టిడిపికి 23, జనసేనకు ఒక ఎమ్మెల్యే ఉన్నారు. అయితే టిడిపి నుంచి కరణం బలరాం, వల్లభనేని వంశీ మోహన్, మద్దాలి గిరి, వాసుపల్లి గణేష్ కుమార్ వైసీపీలోకి ఫిరాయించారు. అదే సమయంలో వైసిపి నుంచి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆనం రామనారాయణ రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, ఉండవెల్లి శ్రీదేవి లు టిడిపిలోకి వచ్చారు. తమ పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో వ్యవహరించారని ఆ నలుగురిపై వైసీపీ హై కమాండ్ వేటు వేసింది. ఇప్పుడు ఆ నలుగురిపై అనర్హత వేటు వేయాలని పట్టుబడుతోంది. అయితే తమ పార్టీ నుంచి వెళ్లిన వారిపై సైతం అనర్హత వేటు వర్తిస్తుందని టిడిపి వాదిస్తోంది. స్పీకర్ కు ఫిర్యాదు చేయనుంది.ఇప్పుడు స్పీకర్ తమ్మినేని సీతారాం నిర్ణయం కీలకం కానుంది. వచ్చే ఎన్నికల్లో తమ్మినేని సీతారాంకు సైతం టికెట్ ఇవ్వరని ప్రచారం జరుగుతోంది. అయితే ఆయన పేరు ప్రకటించక పోవడానికి కారణం.. అనర్హత వేటు అవసరం కావడమేనని తేలుతోంది. ఆముదాల వలస నియోజకవర్గం నుంచి ఓ మహిళా అభ్యర్థిని జగన్ ఎంపిక చేసినట్లు టాక్ నడుస్తోంది. సరిగ్గా ఇటువంటి సమయంలోనే అనర్హత వేటు అంశం తెరపైకి రావడం విశేషం. ఇప్పటికే తన మార్పు విషయమై స్పష్టమైన సంకేతాలు రావడంతో.. స్పీకర్ తమ్మినేని సీతారాం ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

# షిండే వర్గానికే శివసేన

ముంబై, జనవరి 11,: శివసేన కోసం పోరాటం చేసిన ఉద్ధవ్ ఠాక్రేకు కోలుకోలేని దెబ్బ తగిలింది. మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే వర్గమే నిజమైన శివసేన అని అసెంబ్లీ స్పీకర్ రాహుల్ నార్వేకర్ కీలక నిర్ణయాన్ని వెల్లడించారు. అంతేకాదు. షిండే వర్గానికి చెందిన 16 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలన్న ఉద్ధవ్ వర్గం వాదనను స్పీకర్ తోసిపుచ్చారు. షిండే వర్గానిదే నిజమైన శివసేన అని ఈసీ కూడా స్పష్టం చేసిందన్నారు స్పీకర్. మెజారిటీ వర్గం ఎమ్మెల్యేలు షిండే వైపే ఉన్నారన్నారు. 2018 నాటి నాయకత్వ నిర్మాణం శివసేన రాజ్యాంగానికి అనుగుణంగా లేదని తెలిపారు. ‘2018 నాయకత్వ నిర్మాణం శివసేన పక్షప్రముఖ్‌ను అత్యున్నత పదవిగా పేర్కొందన్నారు. అయితే, శివసేన రాజ్యాంగంలో అత్యున్నత పదవి శివసేన ప్రముఖ్ , రాష్ట్రీయ కార్యకా రిణి అత్యున్నత అధికారిగా పేర్కొ న్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఏక్‌నాథ్ షిండేను తొలగించే అధికారం ఉద్ధవ్ ఠాక్రేకు లేదన్నారు స్పీకర్ నార్వేకర్..2013 నుంచి 2018 వరకు శివసేనలో సంస్థాగత ఎన్నికలు జరుగలేదని స్పీకర్ రాహుల్ నార్వేకర్ తెలిపారు. అయితే, రెండు వర్గాలు సుప్రీంకోర్టుకు భిన్నంగా రాజ్యాంగాన్ని సమర్పించాయని చెప్పారు. ఎన్నికల సంఘం దగ్గర ఉన్న రికార్డులకే తాను పరిమితమైనట్లు తెలిపారు. శివసేన రాజ్యాంగానికి సంబంధించి ఈసీ నుంచి అందిన పత్రాల ఆధారంగా ఏక్‌నాథ్ షిండే వర్గమే నిజమైన శివసేన అని పేర్కొన్నారు. ఆ వర్గం ఎమ్మెల్యేల అనర్హత కోసం దాఖలు చేసిన ఉద్ధవ్ ఠాక్రే వర్గం అభ్యర్థనను స్పీకర్ తోసిపుచ్చారు. స్పీకర్ నిర్ణయంపై ఉద్ధవ్ వర్గం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రధాని మోదీ, అమిత్‌షా చెప్పినట్టు స్పీకర్ నడుచుకున్నారని విమర్శించారు ఉద్ధవ్ వర్గం ఎంపీ ప్రియాంకా చతుర్వేది. మహారాష్ట్ర ప్రజలు మాత్రం తమవైపే ఉన్నారన్నారు.షిండే వర్గానిదే అసలైన శివసేన అని, 16మందిపై అనర్హత పిటిషన్ చెల్లదని స్పీకర్ నిర్ణయం ప్రకటించడంతో ఏక్‌నాథ్ షిండే వర్గానికి చెందిన కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. అయితే మహారాష్ట్ర స్పీకర్ రాహుల్ నార్వేకర్ నిర్ణయంపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని ఉద్ధవ్ వర్గం నేతలు వెల్లడించారు.


# హిట్ అండ్ రన్ చట్టం రద్దు చేయాలి



ఎర్రగుంట్ల ప్రజా పాలన ప్రతినిధి:కడప జిల్లా యర్రగుంట్ల మండలంలోని చిలమకూరు ఐసిఎల్ ఫ్యాక్టరీ వద్ద నుంచి యర్రగుంటకు ద్విచక్ర వాహనాలపై ర్యాలీ ద్వారా చేరుకొని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి హిట్ అండ్ రన్ చట్టం రద్దు చేయాలని ఆలాంధ్ర డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డ్రైవర్లు గురువారం డిప్యూటీ తహశీల్దార్ కి వినతిపత్రం అందజేశారు.అనంతరం విలేకర్లతో డ్రైవర్ అంజి మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా ఈనాడు భారత ప్రభుత్వం అమలు చేయాలని అనుకుంటున్నటువంటి హిట్ అండ్ రన్ చట్టంలో మా డ్రైవర్లకు 10 సంవత్సరాల పాటు జైలు శిక్ష, 7 లక్షల రూపాయల జరిమాన వలన నిరుపేద అయినా డ్రైవర్ల కుటుంభాలు వారి జీవితాలు పూర్తిగా అంధకారంలోకి వెలుతాయి. కాబట్టి కేంద్ర ప్రభుత్వం యందు దయవుంచి ఈ చట్టాన్ని వెనుకకు తీసుకోవలసినదిగా “ఆల్ ఆంధ్రా డ్రైవర్స్ క్లీనర్ వెల్ఫేర్ అసోసియేషన్” వై. ఏస్.ఆర్. కడప జిల్లా కమిటి సభ్యులు డ్రైవర్లు తరుపు నుండి విన్నవించుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు, కె ఆర్ టి కుమార్, హుస్సేన్, పాములేటి,కర్రి బాబు,కుళ్లాయప్ప, శివారెడ్డి, ఖాదర్ భాషా కడప జిల్లా కమిటీ ఆల్ ఆంధ్ర డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులతో పాటు డ్రైవర్లు పాల్గొన్నారు.

# కదలిరా మహాసభలు విజయవంతం.

భీమవరం, జనవరి 11 (ప్రజాపాలన ప్రతినిధి) : ముఖ్యమంత్రి జగన్ విధ్వంస పాలన, వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలపై తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన రా.. కదలిరా మహాసభలు విజయవంతం అయ్యాయని పశ్చిమ గోదావరి జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లను, స్థానిక సమస్యలను రా..కదలిరా బహిరంగ సభల ద్వారా చంద్రబాబు నాయుడు ఎత్తి చూపారని పేర్కొన్నారు. చంద్రబాబు బహిరంగ సభలకు లక్షలాదిగా తరలి వచ్చిన ప్రజలను చూసి తాడేపల్లి ప్యాలస్ లో ప్రకంపనలు మొదలయ్యాయని ఇదే స్ఫూర్తితో రానున్న ఎన్నికలలో తెదేపా, జనసేన పార్టీలు ఘన విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని తోట సీతారామలక్ష్మి ప్రకటనలో తెలిపారు.



# మన సమర్థతను విశ్వానికి చాటి చెప్పిన అసమాన్యుడు

మోదీ.. పదేళ్ల క్రితం ప్రధాని పదవి చేపట్టినప్పుడు ఒక సమర్థుడైన ముఖ్యమంత్రి. అభివృద్ధికి మార్గదర్శి. అవే ఆయనను బీజేపీలో ప్రధాని అభ్యర్థిగా చేశాయి. 2014 మేలో ప్రధాని పీఠంపై కూర్చోబెట్టాయి. కాలం గిర్రున తిరిగింది. పదేళ్లు గడిచాయి. నాడు సమర్థ ముఖ్యమంత్రి నేడు విశ్వగురువు. ప్రపంచ దేశాలన్నీ భారత్‌వైపు చూసేలా మన కీర్తిని, మన సమర్థతను విశ్వానికి చాటి చెప్పిన అసమాన్యుడు. ఒకప్పుడు భారత్ ఏం చేసినా ఆంక్షలు విధించే ప్రపంచ అగ్రదేశాలు.. ఇప్పుడు ఏది చేసినా.. గమ్మున చూస్తూ కూర్చుంటున్నాయి. అంతలా మన బలం, బలగం, కీర్తి, సమర్థతను పెంచారు నరేంద్రమోదీ. అగ్రంరాజ్యాలకు అణిగి మనిగి ఉండే రోజులు పోయాయి.పొరుగున ఉన్న మన దాయాది దేశంలో యుద్ధం తర్వాత మన సైన్యాన్ని బలోపేతం చేయడానికి అణ్వాయుధాలు సమకూర్చుకోవాలనుకుంది. ఈమేరకు అణు పరీక్షలు నిర్వహించింది. కానీ, అగ్రరాజ్యాలు భారత్‌ను భయపెట్టాయి. వ్యాపార సంబంధాలు దెబ్బతీస్తామని, ఆక్షలు విధిస్తామని, ఆర్థికసాయం అందకుండా చేస్తామని హెచ్చరించాయి. దీంతో శక్తివంతమైన ప్రధాని అయిన ఇందర కూడా ఒక్క అణ్వాయుధ పరీక్షకే పరిమితమైంది.కాంగ్రెస్ దేశాన్ని పాలించినతం కాలం ప్రపంచ దేశాలకు తలొగ్గిన భారత్.. వాజ్‌పేయి ప్రధాని అయిన తర్వాత పరిస్థితి మారిపోయింది. కార్గిల్ యుద్ధం వాజ్‌పేయిని మరింత శక్తివంతం చేసింది. కార్గిల్ విజయం తర్వాత తన దౌత్య నీతితో పాకిస్థాన్‌పై భారత దాడిని నవంర్థంచుకున్నారు. అమెరికాలాంటి కొన్ని దేశాలు ఆంక్షలు విధిస్తామని భయపెట్టినా వెనుకడుగు వేయలేదు. ఇక అణు పరీక్షలకు వెనుకాడలేదు. ఒకేసారి ఐదు అణుపరీక్షలు నిర్వహించి భారత శక్తి సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పారు. తర్వాత వచ్చిన మన్‌మోహన్‌సింగ్.. మళ్లీ ధనిక దేశాల కనుసన్నల్లోనే పనిచేశారు. భారత్‌ను అభివృద్ధి చెందుతున్న దేశంగానే ఉంచారు. ఆర్థికవేత్త అయినా.. ఆంక్షల నడుమ పనిచేయాల్సిన పరిస్థితే. 2004 నుంచి 2014 వరకు ఇదే కొనసాగింది.ఇక 2013 వరకు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉండి ఆ రాష్ట్రాన్ని అభివృద్ధిలో దేశంలోనే అగ్రగామిగా, ఆదర్శంగా తీర్చిదిద్దిన నరేంద్రమోదీ.. తర్వాత బీజేపీ ప్రధాని అభ్యర్థి అయ్యారు. అప్పటికే మూడు పర్యాయాలు గుజరాత్ సీఎంగా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందారు. గోద్రా అల్లర్లు మోదీ రాజకీయ జీవితానికి కాస్త ఇబ్బందిగా మారినా అవి ప్రధాని పదవి చేపట్టేందుకు అడ్డురాలేదు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ప్రధాని అభ్యర్థిగా మోదీని ప్రమోట్ చేసి ఎన్నికలకు వెళ్లింది. యావత్ భారత దేశం ఆయనను అంగీకరించింది. దీంతో మోదీ ప్రధాని పీఠం అధిష్టించారు. ఇక అప్పటి నుంచి భారత అభివృద్ధి, ఆర్థిక శక్తిగా ఎదగడం, సైన్యాన్ని సమర్థవంతంగా తయారు చేయడం, శత్రు దేశాలను దెబ్బతీయడంలో మోదీ తనకు తిరుగులేదని నిరూపించుకున్నారు. పుల్వామా ఘటన తర్వాత సర్జికల్ స్ట్రైక్ జరిపి.. పాకిస్థాన్‌పై ఆదేశ భూభాగంలోకి చొచ్చుకెళ్లి అక్కడి ఉగ్రస్థావరాలను ధ్వంసం చేశారు. పెద్దనోట్లు రద్దు చేసి పాకిస్థాన్ ఆర్థిక మూలాలను దెబ్బతీశారు. ప్రపంచంలో రెండో శక్తివంతమైన దేశంగా ఉన్న మన పొరుగు దేశం చైనాకు చుక్కలు చూపించారు. గాల్వాన్ ఘటన తర్వాత ఆర్థిక ఆంక్షలు విధించారు. ఎగుమతులను నిషేధించారు. వ్యాపారాన్ని దెబ్బతీశారు. యాప్స్‌ను నిషేధించారు. ఇప్పుడు చైనా మద్దతుతో రెచ్చిపోయిన మాల్దీవులకు చుక్కలు చూపిస్తున్నారు.ఇక అభివృద్ధిలో భారత్‌ను ఐదో ఆర్థిక శక్తిగా నిలిపారు. ఇంగ్లండ్‌ను వెనక్కు నెట్టి? భారత్ ప్రపంచ ధనిక దేశాల్లో ఐదో స్థానంలో నిలిచేలా చేశారు మోదీ. మరో ఐదేళ్లలో భారత్‌ను మూడో స్థానంలో నిలపడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. ఎలాంటి బెదిరంపులకు లొంగకుండా.. దేశ భద్రత, రక్షణ, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ డిఫెన్స్ మోడ్‌లో ఉన్న భారత్‌ను అఫెన్స్ మోడ్‌లో నిలబెట్టారు. పేద దేశాలకు ఆర్థిక సాయంలోనూ ఎక్కడా తగ్గడం లేదు. మిత్రదేశాలకు అండగా, శత్రు దేశాలకు శత్రువగానే సమాధానం ఇస్తున్నారు. దీంతో యావత్ ప్రపంచమే .



## స్వామి వివేకానంద జయంతోత్సవం మరియు జాతీయ యువజన దినోత్సవం

ప్రజాపాలన ప్రతినిధి, గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు మండలం సింగలూరు గ్రామంలో శుక్రవారం స్వామి వివేకానంద జయంతోత్సవం మరియు జాతీయ యువజన దినోత్సవం ఘనంగా జరుపనున్నామని భాగ్య విధాత ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ డాక్టర్ బండారు శ్యామ్ కుమార్ తెలిపారు. డాక్టర్ బండారు మట్లాడుతూ 2006 లో పురుడుపోసుకున్న ఆదర్శ గ్రామ తయారీ 18 వ ఏట చక్కగా ముస్తాబైన సింగలూరు ఆత్మీయ మిత్రులకు, శ్రేయోభిలాషులందరికి స్వాగతం పలుకుతోందన్నారు. కీ.శే. బండారు బ్రహ్మారావు,సీతామహాలక్ష్మీ కమ్యూనిటీ హాలు వేదికగా జరిగే ఈ ఉత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా గుడివాడ డిఎస్పీ పి శ్రీకాంత్, గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బి కరుణ కుమార్, ఎఎన్నార్ కళాశాల కార్యదర్శి కెఎస్ అప్పారావు, భారత వికాస్ పరిషత్ అమరావతి ప్రాంత అధ్యక్షులు రూప్ చంద్ జైన్, సిద్ధార్థ స్కూల్ ప్రిన్సిపాల్ సిహెచ్ విజయ కుమార్, సర్పంచ్ కె అర్జునరావు తదితరులు పాల్గొంటారన్నారు.

## జనసేన మండల కమిటీ సమావేశం



ప్రజా పాలన ప్రతినిధి పోరుమామిళ్ల: జనసేన నాయకులూ శీలం సెట్టి లక్షుమయ్య ఆధ్వర్యంలో మండల కమిటీ సమావేశం. బద్వేలు నియోజకవర్గం, పోరుమామిళ్ల జనసేన కార్యాలయంలో మండల కమిటి సభ్యులతో సమావేశం రాబోయే రోజుల్లో జనసేన బలోపేత కోసం చర్చించడం జరిగింది.ఎన్నికలు బూతు లెవెల్లో ఎలా పని చేయాలి అని మండల కమిటీ సభ్యుల సమావేశం.ఈ సమావేశంలో పోరుమామిళ్ల మండల కమిటీ సభ్యులు, చెన్నంశెట్టి సుబ్బరాయుడు, బాశెట్టి శేఖర్, దేవిరెడ్డి నాగార్జున, ఇమ్రాన్, లకిది శ్రీరాములు,నగిరి రమణయ్య, రాఘవేంద్ర, కంట శ్రీనివాసులు,సోమిశెట్టి మహేష్,రఫీ, బాబు, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## పాపం ..వంశీ సీటు చిరిగిపోయిందే...



విజయవాడ, జనవరి 11,: వైసీపీ తన అభ్యర్థులను ప్రకటించే పనిలో ఉంది. ఇప్పటికే రెండు జాబితాలను విడుదల చేసిన వైసీపీ అధినాయకత్వం మూడో జాబితాను కూడా సిద్ధం చేసింది. అయితే రెండు జాబితాల్లో దాదాపు 38 మంది స్థానాల్లో కొత్తవారిని ఇన్‌ఛార్జులుగా నియమించారు. గత ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలుగుదేశం పార్టీ నుంచి నలుగురు ఎమ్మెల్యేలు వైసీపీకి అనుకూలురుగా మారిపోయారు. వారు నేరుగా పార్టీలో చేరకపోయినా అధికార పార్టీ మద్దతుదారులుగా ఉన్నారు. అయితే వీరిలో ఇప్పటికే ఒకరికి టిక్కెట్ ను నిరాకరిస్తూ వైసీపీ అధినాయకత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో మిగిలిన స్థానాలపై కూడా కొన్ని అనుమానాలు బయలుదేరాయి. టీడీపీ నుంచి 2019 ఎన్నికల్లో గెలిచిన చీరాల నుంచి కరణం బలరామకృష్ణమూర్తి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుంచి మద్దాలి గిరి, గన్నవరం నుంచి వల్లభనేని వంశీ, విశాఖ దక్షిణ నియోజకవర్గం నుంచి వాసుపల్లి గణేష్ కుమార్ లు వైసీపీ మద్దతుదారులుగా నిలిచారు. వీరిలో గుంటూరు పశ్చిమ నుంచి వైసీపీ అధినాయకత్వం మద్దాలి గిరిని తప్పించింది. ఆయన స్థానంలో మంత్రి విడదల రజనిని ఇన్‌ఛార్జిగా నియమించింది. దీంతో మిగిలిన వారి పరిస్థితి ఏంటన్న చర్చ జరుగుతుంది. అయితే చీరాల నుంచి కరణం బలరాం కుటుంబానికే టిక్కెట్ దక్కుతుందని చెబుతున్నారు. అలాగే వాసుపల్లి గణేశ్‌కు కూడా టిక్కెట్ లభిస్తుందన్న అంచనాలు ఉన్నాయి. కానీ గన్నవరం నుంచి వల్లభనేని వంశీని తప్పిస్తారన్న ప్రచారం మాత్రం జోరుగా సాగుతుంది. ఎందుకంటే ఇప్పటికే పెనమలూరు వైసీపీ ఎమ్మెల్యే పార్థసారథిని గన్నవరం వెళ్లాలని వైసీపీ నాయకత్వం కోరినట్లు వార్తలు వస్తున్నాయి. అంటే వల్లభనేని వంశీని గన్నవరం తప్పించడానికే పార్టీ హైకమాండ్ సిద్ధమయినట్లేనా? అన్న అనుమానాలు బయలుదేరాయి. అయితే పార్థసారథి మాత్రం గన్నవరం వెళ్లేందుకు సుతారమూ ఇష్టపడటం లేదు. దీంతో గన్నవరం పెద్దగా ఫోకస్ కాకపోయినా వల్లభనేని వంశీకి తిరిగి టిక్కెట్ ఇస్తే వైసీపీ నుంచి ఈసారి జరిగే ఎన్నికల్లో గెలవడం కష్టమని సర్వేలు కూడా చెబుతున్నాయని అంటున్నారు. ఈ నేపథ్యంలో వల్లభనేని వంశీ స్థానంలో ఎవరికి టిక్కెట్ ఇస్తారన్న చర్చ జరుగుతుంది. వల్లభనేని వంశీ గన్నవరం నుంచి రెండుసార్లు టీడీపీ నుంచి పోటీ చేసి గెలిచారు. అయితే గత ఎన్నికల్లో ఆయనకు తక్కువ మెజారిటీ మాత్రమే వచ్చింది. అక్కడ గత ఎన్నికలలో పోటీ చేసిన యార్లగడ్డ వెంకట్రావు టీడీపీలోకి వెళ్లి అక్కడ ఇన్‌ఛార్జి పదవిని చేపట్టారు. అంటే యార్లగడ్డను గన్నవరంలో వైసీపీ అభ్యర్థి ఎదుర్కొనాల్సి ఉంటుంది. కానీ వైసీపీలో దుట్టా రామచంద్రరావు కూడా వల్లభనేని వంశీ నాయకత్వాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఈ నేపథ్యంలో వల్లభనేని వంశీని పూర్తిగా పక్కన పెడతారా? లేక ఆయనకు మరొక సీటును కేటాయిస్తారా? అన్న దానిపై కూడా చర్చ జరుగుతుంది. పెనమలూరు నుంచి వల్లభనేని వంశీని పోటీ చేయించాలన్న ఆలోచనలో జగన్ ఉన్నట్లు కూడా ఒక వాదన వినిపిస్తుంది. మొత్తం మీద గన్నవరం సీటు మాత్రం వంశీకి గల్లంతయినట్లేనన్నది పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం.

## రాయుడికి ప్లేస్ ఫిక్స్....






విజయవాడ, జనవరి 11,: మాజీ క్రికెటర్ అంబటి రాయుడు జనసేన అధినేత పవన్ కల్యాణ? ను కలిశారు. ఆయనతో మూడు గంటల పాటు చర్చించారు. ఇద్దరి మధ్య తాజా రాజకీయ పరిణామాలు చర్చకు వచ్చినట్లు తెలిసింది. అంబటి రాయుడు పదిహేను రోజుల క్రితం వైఎస్ జగన్ ను కలిసి వైసీపీ కండువా కప్పుకున్నారు. కానీ కండువా కప్పుకున్న పది రోజుల్లోనే తాను రాజకీయాల నుంచి తప్పుకున్నట్లు ప్రకటించారు. వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు ట్వీట్ చేశారు. అయితే దానిపై పలు రకాలుగా కామెంట్స్ రావడంతో ఆయన వివరణ ఇచ్చుకున్నారు. దుబాయ్ లో జరిగే ఇంటర్నేషనల్ లీగ్ లో ఆడేందుకే రాజీనామా చేశానని ప్రకటించారు. క్రికెట్ ఆడాలంటే రాజకీయ పార్టీలలో ఉండకూడదని కూడా రాయుడు ట్వీట్ చేయడంతో ఆ వాదనకు ఇక తెరపడింది. మళ్లీ తాజాగా జనసేన అధినేత పవన్ కల్యాణ? ను అంబటి రాయుడు కలవడంతో ఆయన రాజకీయాల్లో కొనసాగుతారని స్పష్టమవుతుంది. జనసేన కూడా బలమైన అభ్యర్థులను పార్టీ లోకి చేర్చుకునే ప్రయత్నం చేస్తుంది. అందులో భాగంగానే రాయుడిని జనసేనలోకి చేర్చుకుని ఎన్నికల బరిలోకి దించాలని యోచిస్తుంది. రాయుడిని గుంటూరు నుంచే బరిలోకి దింపడంపై జనసేన సీరియస్ గా ఆలోచి స్తుంది. టీడీపీ లో పొత్తులో భాగంగా కేవలం అసెంబ్లీ స్థానాలు మాత్రమే కాకుండా పార్లమెంటు స్థానాల్లోనూ బలమైన అభ్యర్థులను బరిలోకి దింపాలని అనుకుంటుంది. ఈ నేపథ్యంలోనే జనసేన అధినేత పవన్ కల్యాణ? అంబటి రాయుడితో మూడు గంటల పాటు సమావేశమయ్యారని పార్టీ వర్గాలు తెలిపాయి. అయితే రాయుడు పేరు గుంటూరు లేదా మచిలీపట్నం స్థానాలకు పరిశీలనలో ఉందని జనసేన పార్టీ నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. గుంటూరు, విజయవాడ పార్లమెంటు స్థానాలను సాధారణంగా కమ్మ సామాజికవర్గానికి చెందిన వారినే పోటీకి దింపుతారు. గుంటూరులో గల్లా జయదేవ్ రాజకీయాలకు దూరంగా ఉంటున్నప్పటికీ అక్కడి కంటే రాయుడికి మచిలీపట్నమే సేఫ్ అని చెబుతున్నారు. అక్కడ మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణను అసెంబ్లీకి పంపాలన్న ప్రతిపాదనను తెలుగుదేశం పార్టీ ముందు జనసేన అధినేత పవన్ కల్యాణ్ పెట్టే అవకాశముందని కూడా తెలుస్తోంది. దీనివల్ల మచిలీ పట్నంలోని యువత మాత్రమే కాకుండా కొన్ని సామాజికవర్గాల ఓట్లు సాలిడ్‌గా కూటమి అభ్యర్థులకు పడతాయని కూడా జనసేన టీడీపీ అధినేత చంద్రబాబుకు నచ్చ చెబుతుందంటున్నారు.అలాగే కర్నూలు నుంచి వైసీపీకి రాజీనామా చేసిన డాక్టర్ సంజీవ్ కుమార్ ను పార్టీలోకి తీసుకుని ఆ స్థానాన్ని కూడా రాయలసీమ నుంచి తమ ఖాతాలో వేసుకోవాలని జనసేన భావిస్తుంది. సంజీవ్ కుమార్ కూడా జనసేనలోకి వచ్చేందుకు సుముఖత వ్యక్తం చేశారని సమాచారం. వైద్యుడిగా ఆయనకు ఉన్న మంచిపేరుతో పాటు చేనేత సామాజికవర్గం ఓట్లు ఆ పార్లమెంటు పరిధిలో అధికంగా ఉండటంతో కూటమికి కలసి వస్తుందని కూడా పవన్ భావిస్తున్నారు. మచిలీపట్నం, కర్నూలు, కాకినాడ పార్లమెంటు స్థానాల్లో పోటీ చేసేందుకు పవన్ సిద్ధం చేసుకుంటున్నారు. అందుకు ధీటైన అభ్యర్థుల అన్వేషణలో ఉన్నారు. అందుకే అంబటి రాయుడిని పార్టీలోకి ఆహ్వానించారని సమాచారం. మచిలీపట్నం నియోజ కవర్గం నుంచి అంబటి రాయుడు జనసేన తరుపున పోటీ చేయడం ఖాయంగా కనిపిస్తుంది.

## మాకొద్దు...మేము ఉండలేం..

### దగ్గుబాటి వెంకటేశ్వరరావు అంతర్మథనం

చీరాల, జనవరి 11,:వైసీపీ నేత, మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వర రావు మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్నికల్లో పోటీ చేసేందుకు టికెట్ రానివాళ్లు అందరూ అదృష్ణవంతులే అని అన్నారు. బాపట్లజిల్లా కారంచేడు మండలం కుంకలమర్రులో రుద్రభూమి మహాప్రస్థానం ప్రారంభోత్సవంలో దగ్గుబాటి వెంకటేశ్వర రావు పాల్గొన్నారు. ఆయనతోపాటు మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ కూడా ఉన్నారు. ప్రస్తుత రాజకీయాల్లో ఎన్నికల్లో గెలవడానికి రూ.కోట్లు ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొందని దగ్గుబాటి వెంకటేశ్వర రావు చెప్పారు. గతంలో గెలిచినా సంపాదించుకొనే ప్రయత్నం చేసేవారని.. ఇప్పుడు ఆ పరిస్థితి లేదని అన్నారు. ఇప్పటి పరిస్థితుల్లో ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచినా ప్రజలకు సేవ చేసే అవకాశం లేకుండాపోయిందని దగ్గుబాటి అభిప్రాయపడ్డారు. పార్టీకి అధిపతిగా ఉన్నవాళ్లు.. ఎమ్మెల్యేలు, ఎంపీల ద్వారా రాబడిని సెంట్రలైజ్ చేసుకున్నారని అన్నారు. మద్యం, ఇసుక రవాణా ద్వారా ఎక్కడి నుంచి డబ్బు వస్తుందో పార్టీల అధిపతులే పెత్తనం చెలాయిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యేలకు ప్రజా సేవ చేసే అవకాశమే లేకుండాపోయిందని అన్నారు.ఎన్నికల్లో టికెట్లు రానివారు చాలా అదృష్టవంతులని దగ్గుబాటి వెంకటేశ్వరరావు అన్నారు. వారికి రూ.30 నుంచి రూ.40 కోట్లు మిగిలినట్లేనని అన్నారు. వాళ్ల జీవితంలో సంపాదించుకున్న సొమ్మును ఎన్నికల్లో పెట్టేసి అనవసరంగా పిల్లల్ని రోడ్డు పాలు చేయొద్దని పిలుపుఇచ్చారు. ఎమ్మెల్యేలుగా ఎన్నికైతే ఏదో ఒక మార్గంలో సంపాదించుకొనే పరిస్థితి.. దాన్ని తర్వాత మళ్లీ ఎన్నికల కోసం ఖర్చు పెట్టే పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. ఇప్పుడు ఖర్చు తప్ప రాబడి అనేది లేకుండా ఉందని అన్నారు. ఎమ్మెల్యే గెలిచాక ఏడుస్తాడు.. ఓడినవాడు, టికెట్ లేని వాడు ముందే ఏడుస్తాడని వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత రాజకీయాల్లో తాము ఇమడలేమని స్పష్టం చేశారు.

## తిరుపతిలో దొంగ ఓట్ల పంచాయితీ



తిరుపతి, జనవరి 11,: తిరుపతి జిల్లాలో దొంగ ఓట్ల రాజకీయం ఆసక్తికరంగా మారింది. తిరుపతి, చంద్రగిరిలో లక్షలాదిగా దొంగ ఓట్లు ఉన్నాయన్న తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఆరోపణలపై సవాళ్ల పర్వం కొనసాగుతోంది. దొంగ ఓట్లు తొలగించాలంటూ టీడీపీ ఆందోళనలు చేస్తుంటే, ఆధారాలు లేకుండా ఓటు తొలగించాలంటున్న టీడీపీ నేతలపై చర్యలు తీసుకోవాలంటున్నారు వైసీపీ నేతలు.. ఒకరిపై మరొకరు పిర్యాదులతో నమోదైన కేసులు తిరుపతి జిల్లా పాలిటిక్స్ లో హీట్‌ను పెంచాయి.2024 సార్వత్రిక ఎన్నికలు ఎప్పుడన్న స్పష్టత రాకముందే తిరుపతి జిల్లాలో దొంగ ఓట్ల వ్యవహారం తారాస్థాయి కి చేరింది. ఎన్నికల సంఘాన్ని కలిసిన టీడీపీ అధినేత చంద్రబాబు దొంగ ఓట్లపై చేసిన ఫిర్యాదులు ఆరోపణలు తిరుపతి జిల్లాలో చర్చగా మారాయి. తిరుపతి చంద్రగిరి నియోజకవర్గాల్లో దొంగ ఓట్లు లక్షల్లో ఉన్నాయన్న చంద్రబాబు ఆరోపణలు రాజకీయ సవాళ్లకు కారణం అయ్యింది. టీడీపీ అధినేత చంద్రబాబు సొంత నియోజకవర్గం చంద్రగిరిలో లక్ష దొంగ ఓట్లు ఉన్నాయని చేసిన కామెంట్స్ కు వైసీపీ గట్టిగానే కౌంటర్ ఇచ్చే ప్రయత్నం చేసింది.ఇందులో భాగంగానే ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కొడుకు చంద్రగిరి వైసీపీ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ మీడియా ముందుకు వచ్చారు. టీడీపీ అధినేత చంద్రబాబుకు చంద్రగిరి వైసీపీ ఇన్‌ఛార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. చంద్రగిరిలో లక్ష దొంగ ఓట్లు ఉన్నాయని చంద్రబాబు ఆరోపించడం తగదంటూ ఆధారాలు చూపే ప్రయత్నం చేశారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో చంద్రగిరి అసెంబ్లీ పరిధిలో 2,91,734 ఓట్లే ఉంటే ఇప్పుడు 3,08,672 ఓట్లు ఉన్నాయన్నారు. 5 ఏళ్ల పెరిగిన ఓట్లు దాదాపు 16వేలు ఓట్లు మాత్రమేన్నారు. చంద్రబాబు ఆరోపించినట్లు లక్ష దొంగ ఓట్లు ఉంటే 3,91, 734 ఉండాలన్నారు. మరి చంద్రగిరి అసెంబ్లీ పరిధిలో 3,08,672 ఓట్లు మాత్రమే ఎందుకు ఉన్నాయని ప్రశ్నించిన చంద్రగిరి వైసీపీ అభ్యర్థి మోహిత్ చంద్రబాబు ఆరోపణలపై న్యాయపోరాటం చేస్తా మన్నారు.చంద్రబాబు తాత సమానులని అలాంటి వ్యక్తి వాస్తవాలు తెలుసుకోకుండా అబద్ధాలు మాట్లాడడం బాధ కలిగిస్తుందన్నారు. గతేడాది నవంబర్ లో కేవలం 4 రోజుల్లోనే టీడీపీకి చెందినవారు 14,200 ఓట్లు తొలగించాలని దరఖాస్తు చేశారన్నారు. ఓట్ల తొలగింపుకు సూత్రధారులు పై కేసులు నమోదు చేయాలని ఇప్పటికే పలు పిఎస్ లో వైసీపీ ఫిర్యాదులు కూడా చేసిందన్నారు. అసత్య ఆరోపణలు, ఇప్పుడు సమాచారంతో ఫారం 7 పెట్టిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ మేరకు ఎన్నికల సంఘానికి.

